కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 39 విశాఖపట్నం, 16 నవంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరింది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అసలు మొదలే కాలేదు. సమీప భవిష్యత్తులో ప్రైవేటీకరణ జరగదు. లాభాలు బాటలో నడపాలన్న ఉద్దేశం ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరింది. ఈ నెల 22 నుంచి విశాఖ నుంచి వారణాసి వరకు రైలు ప్రారంభం అవుతుంది. కాశీ వెళ్ళే వారికి ఈ రైలు ఒక వరం..ఈ అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీ, రైల్వే మంత్రి కృతజ్ఞతలు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి కావడానికి కృషి చేస్తాను. కార్మికుల పట్ల జగన్ సర్కార్ నిర్లక్ష్యము వహిస్తోంది.. ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్వహణ చేత కాకపోతే కేంద్రానికి అప్పజెప్పండి.

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు కామెంట్స్**

రానున్న ఎన్నికలలో విశాఖ ఉత్తర నియోజక వర్గం నుంచి బరిలోకి దిగుతున్నాను. నా నియోజకవర్గంలో వేలాది దొంగ ఓట్లు నమోదు అయ్యాయి. నా నియోజక వర్గంలో 52 వేల పైగా ఓట్లు ఉన్నాయి ...కానీ మనుషులు లేరు. దొంగ ఓట్లు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదు చేసినా...ఎవరూ పట్టించుకోవడం లేదు. బోగస్ వోట్ల లిస్టు పై కలెక్టర్ కి పిర్యాదు చేస్తాం. అర్హులకు ఓట్లు లేకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. తూర్పు నియోజకర్గంలో వైసిపి ఎంపి సత్యనారాయణ వాలంటీర్ల ద్వారా స్వీట్లు పంచారు. రేపు ఎన్నికల సమయంలో వాలంటీర్స్ తో డబ్బులు పంపిణీ చేస్తారు. రాష్ట్రంలో రాక్షస పాలన ఉంది.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెలలో ప్రారంభిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోక్య రాజ్ తెలిపారు. బుధవారం ఉదయం సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోక్య రాజ్ జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున తో కలిసి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సన్నద్ధత, కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు , పథకాలపై ప్రజలలో చైతన్యం, అవగాహన కోసం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ను నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలో ఈ నెలలో ప్రారంభించు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జనవరి 26 వ తేదీ వరకు జరుగుతుందని, ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు నోడల్ అధికారి, ఆహ్వాన, ఉత్సవ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాన

(మిగతా 2లో)

## 36 మందిని పొట్టనబెట్టుకున్న బస్సు ప్రమాదం



**శ్రీనగర్:** జమ్మూ కాశ్మీర్‌లో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఓ రోడ్డు ప్రమాదంలో 36 మంది ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఆరుమంది పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఫలితంగా మృతుల సంఖ్య మరిం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అత్యవసర వైద్య చికిత్సను అందిస్తోన్నారు.

జమ్మూ కాశ్మీర్ దోడా జిల్లాలోని అస్సార్ సమీపంలో ఈ దుర్ఘటన సంభవించింది. సుమారు 55 మంది ప్రయాణికులతో బటోటే నుంచి కిష్తవార్‌కు బయలుదేరిన బస్సు నంబర్ జేకే 02 సీఎన్ 6555 మార్గమధ్యలో ప్రమాదానికి గురైంది. బటోటే- కిష్తవార్ జాతీయ రహదారిపై ట్రుంగల్- అస్సార్ మధ్య అదుపు తప్పింది. సుమారు 300 అడుగుల లోతు ఉన్న లోయలో పడింది.

ఈ ఘటనలో తొలుత 19 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. క్రమంగా మృతుల సంఖ్య పెరుగుతూ వెళ్లింది. 36కు చేరుకుంది. గాయపడ్డ వారిలో మరో ఆరుమంది పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం

(మిగతా 2లో)

## వాయుగుండంగా మారనున్న అల్పపీడనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వాయుగుండంగా మారింది. ఈ ఉదయం విశాఖకు ఆగ్నేయంగా 510 కిలోమీటర్లు, ఒడిస్సా పారాదీప్‌కు ఆగ్నేయంగా 650 కిలోమీటర్లు, బెంగాల్‌కు దక్షిణంగా 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రేపటికల్లా తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మరోవైపు శ్రీలంక తీర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో చెదురుమదురు వర్షాలు కురుస్తాయని సూచిస్తోంది వాతావరణ

(మిగతా 2లో)

## 17న స్వరూపానందేంద్ర జన్మోత్సవం

● విశాఖ శారదాపీఠంలో భారీ ఏర్పాట్లు ● వైదిక, సేవా కార్యక్రమాలతో వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి జన్మోత్సవానికి భారీ ఏర్పాట్లు చేపట్టారు. శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల సమ్మిళితంగా వేడుకలను నిర్వహిస్తున్నారు. ఆంధ్ర, తెలంగాణతో పాటు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలు, ముంబాయి మహా నగరంలోను స్వరూపా నందేంద్ర శిష్యులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. చినముషిడివాడలోని విశాఖ శారదా పీఠం ఆవరణలో శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పీఠం ప్రాంగణాన్ని సర్వాంగ సుంద రంగా ముస్తాబు చేస్తున్నారు. ఏటా నాగుల చవితి రోజున స్వరూపానందేంద్ర స్వామి జన్మోత్సవాన్ని నిర్వహిస్తారు. 17వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు మహా గణపతి పూజతో వేడుకలు ప్రారంభమవు తాయి. అనంతరం స్వరూపానందేంద్ర స్వామి తన అనుష్ఠాన దైవం షణ్ముఖ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి స్వహస్తాలతో అభిషేకం నిర్వహిస్తారు. నాగులచవితి సందర్భంగా పీఠంలోని నాగ దేవత విగ్రహాన్ని పంచామృతాలతో అభిషేకిస్తారు. పండితులు ఆయుష్య హెూమం, ఆవహంతీ హెూమాలను చేపడతారు. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి గురువులు స్వరూపానందేంద్ర స్వామికి పాదపూజ చేసి భిక్షావందనం సమర్పిస్తారు. మధ్యాహ్నం నుంచి

(మిగతా 2లో)

## ఇదీ నా ధైర్యం, దళారులు నాకు వద్దు



మీ బిడ్డకు దళారులు అవసరం లేదు. మీ బిడ్డ నమ్మేదల్లా చేసిన మంచినే..అంటూ సీఎం జగన్ చెప్పుకొచ్చారు. మాచర్ల వద్ద వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు.పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పల్నాటి సీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా అడుగులు వేస్తూ పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ప్రాజెక్టు చేపట్టారు. ప్రస్తుతం అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశాం. ఏదైనా పని చేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సీఎం పేర్కొన్నారు.

**కురుక్షేత్ర యుద్ధం :** త్వరలో కురుక్షేత్ర యుద్ధం జరగనుందని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. 2014లో కూడా ఇదే దత్తపుత్రుడు, చంద్రబాబుతో కలిసి పోటీ చేశాడు. కలిసే మేనిఫెస్టో విడుదల చేశారని చెప్పారు. ఇదే దత్తపుత్రుడు ఆ మేనిఫెస్టోకు నేను పూచీ అని చెప్పారని గుర్తు చేసారు. వీరు సరిపోరని మోదీని కూడా కలుపుకున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం పట్టదు. చంద్రబాబు పాలనలో మోసాలు, వెన్నుపోటు, అబద్ధాలే. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కటైనా మంచి కార్యక్రమం చేపట్టలేదు. కుప్పం ప్రజలకే నీళ్లు ఇవ్వని చంద్రబాబు ఇతర ప్రాంతాలను బాగు చేస్తారా అని ప్రశ్నించారు. తన పాలనలో ఎంతటి కష్టకాలంలోనూ అభివృద్ధి సంక్షేమాన్ని ఆపలేదని వివరించారు.

**ఇదీ మన ధైర్యం :** మంచి జరిగితేనే ఓటేయండని చెప్పే ధైర్యం తమదని జగన్ చెప్పుకొచ్చారు. అన్ని వర్గాలకు మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఉన్నామన్నారు. పొత్తులను తాము నమ్ముకోలేదన్నారు. తన ధైర్యం ప్రజలు.. అందుకే మధ్యలో దళారుల్ని పెట్టుకోలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. తన ధైర్యం ఇంటింటికీ చేసిన మంచి, అన్ని సామాజిక వర్గాలకు, అన్ని ప్రాంతాలకు చేసిన మంచే తన ధైర్యంగా వివరించారు.

మనందరి ప్రభుత్వం బటన్ నొక్కి నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి పంపించిన రూ.2.40 లక్షల కోట్లే నా ధైర్యం అంటూ జగన్ చెప్పుకొచ్చారు. ప్రతీ వ్యవస్థలో...ప్రతీ పార్టీలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని జగన్ వ్యాఖ్యానించారు. వీరంతా తమ పార్టీల కోసం కాకుండా చంద్రబాబు కోసం రాజకీయాలు చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేసారు.

**దళారులు అవసరం లేదు :** గతంలో చేసిన మోసాల తరహాలోనే మరోసారి 11 హామీలతో ప్రతిపక్షాలు మరోసారి ప్రజలను వంచించేందుకు వస్తున్నారని జగన్ అప్రమత్తం చేసారు. ఇలాంటి రాజకీయం,.పొత్తులు తనకు చేతకాదని చెప్పారు.వైఎస్సార్. జగన్ కు తెలిసింది ఒక్కటేనని..ప్రజల్లో నడవటం.గుండె చప్పుడు వింటమే..నేను విన్నాను. నేను ఉన్నాను అని చెప్పటమేనని

(మిగతా 2లో)

## రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజలను దొంగతనాల పట్ల అప్రమత్తం చేసేందుకు మరియు చెడ్డి గ్యాంగ్ ముఠా, ఇతర దొంగతనాలు నివారించేందుకు రాత్రి, పగలు గస్తీలు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత అర్ధరాత్రి సత్తెమ్మ తల్లి ఆర్చి మరియు ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద బీటు తిరిగే పోలీసులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాత్రి గస్తీ తిరుగుతున్న ఇన్స్పెక్టర్ డి.మోహనరావు లతో ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... అనుమానాస్పద వ్యక్తులను ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం ద్వారా తనిఖీలు నిర్వహించాలని, కెడి, డిసి, తదితర చెడు నడత కలిగిన షీట్ ఉన్నవారిని లక్ష్యంగా తనిఖీలు చేయాలన్నారు.

తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు జరిగే అవకాశం ఉన్నందున, ఇంట్లోకి చొరబడి నగలు, నగదు అపహరించుకు పోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో జిల్లా పోలీసులు విస్తృతంగా మైకు ద్వారా ప్రచారం చేయాలన్నారు.

ప్రజలు బయట ఊర్లకు వెళ్ళేటప్పుడు లాకెడ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి, పగలు గస్తీలో పోలీసులు అటువంటి ఇళ్లపై నిఘా కొనసాగిస్తారన్నారు.

ఇంటికి తాళం వేసి ఊరెళ్లాల్సి వస్తే విలువైన నగలు, నగదు వెంట తీసుకుపోవాలి. లేకుంటే బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలి.

ఊరెళ్తున్న విషయం స్థానిక పోలీస్ స్టేషన్ తెలపడం వలన స్థానిక పోలీసులు ఆ ఇంటిపై నిఘా ఏర్పాటు చేస్తారు. చుట్టుపక్కల వారికి చెప్పి తమ ఇంటిని గమనించాలని, లేదా బంధువుల్లో ఒకరిని ఇంట్లో రాత్రి సమయంలో నిద్రించేటట్లు చూసుకోవాలని తెలిపారు.

వీధుల్లో అనుమానాస్పద వ్యక్తులు మరియు కొత్తవారు కనిపిస్తే ప్రశ్నించాలి. గ్రామాల్లో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గస్తీ ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండి దొంగతనాలు

(మిగతా 2లో)

యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి
కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.
ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.
క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తులు క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్రిములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.
సుమారు 35 ఏళ్లుగా విశాఖనగరంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న
పతంజలి యోగా కేంద్రం సందర్శించండి
పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్చి ఎదురుగా, కళ్యాణి మెస్ ప్రక్కన, ఉషోదయ జంక్షన్, ఎంవీపీ కోలని. విశాఖపట్నం.
యోగా గురువులు : శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440332250

యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

## (మొదటి పేజీ తరువాయిలు)

### విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

మంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్ష బీమా యోజన, పోషన్ శక్తి నిర్మాన్ అభియాన్, జన్ ధన్ యోజన, చేతి వృత్తి దారులకు తదితర పథకాలను ప్రచారం చేస్తూ రోజుకు రెండు పంచాయితీల్లో ప్రచార వాహనంతో చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సమీకరించడం, అవగాహన కల్పించడం జరుగుతుందని, వివిధ పథకాల కింద అర్హులై ఉండి ప్రయోజనం పొందని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించే రోజులలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం కూడా ఉండేలా షెడ్యూలు చేసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పథకాలకు సంబంధించిన శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, మండల అభివృద్ధి అధికారులు కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, లబ్దిదారుల వీడియోలను సంబంధిత పోర్టలు నందు అప్లోడ్ చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున మాట్లాడుతూ ఈరోజు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రధాన మంత్రి చేతులమీదుగా విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. మైదానం, రూరల్ ప్రాంతాలలో ఈ నెల చివర నుండి ప్రారంభమగునని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు రెండు నెలలు పాటు జరుగు విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర షెడ్యూల్ ప్రకారం, ప్రణాళికా బద్ధంగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. యాత్ర జరుగు రోజులలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా పరిషత్ సిఈఓ ఎం పోలి నాయుడు కార్యక్రమ షెడ్యూల్, వివిధ శాఖల అధికారులు చేయవలసిన వివరాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి, జిల్లా వైద్య అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టరు, హౌసింగు ప్రాజెక్టు అధికారి, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజరు, జిల్లా వ్యవసాయఅధికారి, జిల్లా ఉద్యానఅధికారి, జిల్లా మత్స్యఅధికారి, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు అధికారి, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంటు ఇంజనీరు పాల్గొని వారి శాఖల పరిధిలో జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ , జిల్లా పరిషత్ సిఈఓ ఎం పోలి నాయుడు, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసరావు, డి ఎల్ డి ఓ పూర్ణిమా దేవి, జీవీఎంసి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### 36 మందిని పొట్టనబెట్టుకున్న బస్సు ప్రమాదం

ఉందనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, భద్రత సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. లోయలోకి దిగడానికి ప్రత్యేక యంత్రాలను తీసుకొచ్చారు. వాటి సహాయంతో మృతదేహాలు, క్షతగాత్రులను బయటికి తీసుకుని రాగలిగారు. అంతపై నుంచి కిందపడటం వల్ల బస్సు నామరూపాల్లేకుండా పోయింది. మొత్తం నుజ్జునుజ్జు అయింది.

ఈ ఘటన పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. గాయపడ్డ వారికి 50 వేల రూపాయలను అందజేయనున్నట్లు చెప్పారు.

### వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

శాఖ. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని.. పోర్టులో మొదటి ప్రమాద హెచ్చరిక లు జారీ చేశారు.

వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోంది. మరింత బలపడి రేపటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఆ తరువాత దిశ మార్చుకుని ఒరిస్సా వైపు వెళ్లనుందని చెబుతున్నారు ఐఎండీ అధికారులు. ఈరోజు, రేపు కోస్తా తీరం వెంబడి గంటకు 45-55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని మత్స్యకారులెవరు ఆంధ్ర తీరంలో వేటకు వెళ్లొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద సూచిస్తున్నారు.

### 17న స్వరూపానందేంద్ర జన్మోత్సవం

పండితోత్తములచే వేద సభ ఉంటుంది. దీనిలో పాల్గొనడానికి రాష్ట్ర నలుమూలల నుండి పండితులను ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా చేపట్టే సేవా కార్యక్రమాలను శ్రీ శారదాపీఠం ఛారిటబుల్ ట్రస్టు పర్యవేక్షిస్తుంది. ఇందులో భాగంగా ఎక్కడికక్కడ అన్నదానం నిర్వహిస్తారు. సాయంత్రం నిరుపేద మహిళలకు వస్త్రదానం చేసేందుకు చీరలను పంపిణీ చేస్తారు.

### ఇదీ నా ధైర్యం, దళారులు నాకు వద్దు

వివరించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ మాటను అమలు చేస్తాడని చెప్పుకొచ్చారు.

చంద్రబాబు కుమారుడికి తెలుగులో మాట్లాడటం రాదని..ఇంగ్లీషు గురించి చెప్పే పని లేదని ఎద్దేవా చేసారు. చంద్రబాబు తన బినామీల భూముల ధరలు పెరగాలని అమరావతిని రాజధానిగా భ్రమ కలిగించారని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి మూడు ప్రాంతాలకు సమన్యాయం చేశారా అని జగన్ ప్రశ్నించారు.

### రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ

నివారణకు తమ వంతు సహకారం అందించి, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని డయల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలన్నారు.

అవకాశం ఉన్నవారు తమ ఇళ్లకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసుకొని మొబైల్ ఫోన్ తో అనుసంధానం చేసుకోవాలని కోరారు.

## చట్టాలపై అవగాహనతోనే బాల్య వివాహాలను అరికట్టగలం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చట్టాలపై అవగాహన ద్వారానే సమాజంలో జరిగే బాల్య వివాహాలను అరికట్టగలమని, ప్రతి ఒక్కరూ తప్పకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, ఒక వేళ ఎవరైనా అలాంటి వాటికి పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. వివాహ సమయంలో అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలుగా పేర్కొంటూ వయసు నిర్ధారణ పత్రాలు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, ఇతర న్యాయపరమైన అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. బాల్య వివాహాల నివారణపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయస్సు నిర్ధారణ పత్రాలు ఉంటేనే పెళ్లికి అర్హులని, దీనిపై అధికారులు విరివిగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, ఒక వేళ బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివాహం చేసుకున్న దంపతులు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా బాల్య వివాహాలను చాలా వరకు నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు. ఫంక్షన్ హాళ్లు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఇతర పెళ్లి వేదికల వద్ద కనీస వివాహ వయస్సును ధృవీకరించే పత్రాలు సమర్పిస్తేనే అక్కడ వివాహాలు చేసేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. అలాగే ఆయా చోట్ల సంబంధిత బోర్డులు ఏర్పాటు చేసి బాల్య వివాహాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం బాలల హక్కులకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.

సమావేశంలో డి.ఎల్.ఎస్.ఎ. జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఎమ్.వి. శేషమ్మ, డీఆర్వో కె. మోహన్ కుమార్, డీఎల్డీవో పూర్ణిమా దేవి, ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి, డీఈవో చంద్రకళ, ఎన్జీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ దందాలలో రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉమ్మడి విశాఖ జిల్లాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసిపి నాయకులు కార్యకర్తలు భూదందాలలో రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నదని, సామాన్య ప్రజలు భూములకు రక్షణ లేకుండా పోతుందని ఎక్కడకక్కడ దాడులు, దౌర్జన్యాలు పాల్పడుతున్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఈరోజు ఉదయం విలేకరుల సమావేశంలో వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అనకాపల్లి జిల్లాలో ప్రధానంగా నకిలీ పత్రాలు సృష్టించి భూములు అక్రమాలకు పాల్పడుతున్నారని, చెరువుల్ని సైతం వదలడం లేదని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 నుండి 1,34,000 భూ అక్రమాలు జరిగాయని స్పందన లో ఫిర్యాదులు అందాయని, అనకాపల్లి జిల్లాలో 1845, విశాఖ జిల్లాలో 450, విజయనగరం జిల్లాలో 697, శ్రీకాకుళం జిల్లాలో 1013 ఫిర్యాదులు చేశారంటే, వైసీపీ ప్రభుత్వంలో దోపిడీలకు నిదర్శమని వెంకటరావు అన్నారు. రాష్ట్రంలో వైసిపి దాడులు, హింసలు, కత్తులు గొడ్డళ్లు తో రెచ్చిపోతుంటే ముఖ్యమంత్రిగా జగన్ ఒక్కరోజు కూడా ఖండించలేదని ఎప్పుడు మౌనం వహిస్తూ ఉంటారని, ఓట్ల కోసం నా ఎస్సీలు నా బీసీలు నా ఎస్టీలు నా ముస్లిం మైనార్టీలు అంటూ వల్లే వేసే ఆయన తన పార్టీ నాయకులే దళితులు, బీసీలు, గిరిజనులపై దాడులకు తెగ పడుతుంటే కనీసం వాటిపై హోంమంత్రి గాని ముఖ్యమంత్రి గాని స్పందించడం లేదని పైగా అధికార పార్టీ కార్యకర్తలకు వత్తాసు పలికేలా పోలీస్ వ్యవస్థను మార్చేసారని, తిరిగి బాధితుల పైన కేసులు పెట్టే విధంగా చట్టాలను మార్చేశారని, చట్టాల్ని కూడా వారి చుట్టాలుగా మార్చుకొని ప్రతిపక్షాలపై అక్రమ కేసులతో వేధిస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. చంద్రబాబుకు సంఘీభావంగా శ్రీకాకుళం నుండి కుప్పం వరకు సైకిల్ యాత్ర చేపట్టిన వెనుకబడిన సామాజిక వర్గం కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై పుంగనూరులో దాష్టికానికి పాల్పడ్డ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు, వైకాపా నాయకులు చెంగలాపురం సూరి తదితరులపై 2013లో రౌడీ షీట్ తెరిచారని ఆ రౌడి షీట్ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు ఎత్తివేసారని, దీంతో గుండాలు రౌడీలు విచ్చలవిడిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రెచ్చిపోతున్నారని వెంకటరావు అన్నారు. అధికార పార్టీ నాయకులు దాడులకు, ఇక అనకాపల్లి జిల్లాలో ఇసుక గ్రావెల్ మట్టి మైన్స్ విచ్చలవిడిగా వైసీపీ నాయకుల అండదండలతో దోపిడీ చేస్తున్నారని గనుల శాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, లీజుదారులకు మంత్రి గుడివాడ అమర్నాథ్ అనుమతితో పర్మిట్లు ఇస్తున్నారని,మైన్స్ ఏడి తన బాధ్యతలను విస్మరించి అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని భవిష్యత్తులో దండన తప్పదని వెంకటరావు హెచ్చరించారు. విలేఖరి సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ కాయల ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 16వ తేదీ మధ్యాహ్నం గం 2:30 లకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా బి.సి., సంక్షేమ సాధికారత అధికారి కె. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. సామాజికంగా విద్యాపరంగా సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా రూపొందించడంతో పాటు అమలు చేయడం, సామాజిక విద్యా ఆర్థిక జీవనోపాధి జనాభా అంశాలకు సంబంధించిన కుల ఆధారిత సమగ్ర గణనను చేపట్టడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు ఆమె తెలిపారు. ప్రతి కుల, వర్గ, సామాజిక, విద్య, ఆర్థిక, అభివృద్ధి వారి ప్రస్తుత స్థితిని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అణగారిన వ్యక్తుల లేదా ఆ వృత్తులను అనుసరిస్తున్న వారి సమస్యలను తెలుసుకుని వారి అభివృద్ధికి మెరుగైన విధానాల అమలు వ్యూహాలను రూపొందించేందుకు సున్నితమైన సమస్యలపై చర్చకు వీలు కల్పించడం జరుగుతుందన్నారు.

సముచితమైన విధాన రూపకల్పన ద్వారా అట్టడుగు వర్గాల అభివృద్ధి అభ్యున్నతి కార్యక్రమాల ద్వారా ఏ కుల సమూహాలు ప్రయోజనం పొందాయో తెలుసుకుని వాటిపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. నిజమైన అర్హత కలిగి ఉండి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందని వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూర్చడం.

జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం ద్వారా సమ సమాజాన్ని సాధించేందుకు గ్రామ సచివాలయాల వ్యవస్థను కులగణన కోసం వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. కులగణన సర్వే పై ఏర్పాటు చేస్తున్న అభిప్రాయ సేకరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితర ప్రజాప్రతినిధులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర సంఘాల నాయకులు, మేధావులు, విరివిగా పాల్గొని తమ అభిప్రాయాలను సలహాలు సూచనలను తెలియజేయాలని ఆమె కోరారు.

| | |
|---|---|
| పంచాంగం | గురువారం 16-11-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం శరదృతువు<br>కార్తీక మాసం |

తిథి : శు. తదియ ప. 12.53

నక్షత్రం : మూల రా. 03.25

వర్జ్యం : ఉ. 07.41 ల 09.45

## అందరం కలిసి పనిచేద్దాం



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట పట్టణంలో జరిగిన సభలో తెదేపా జనసేన ఆత్మీయ సమావేశం బైపాస్ రోడ్ లో గల రఘుపతి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నుండి గడ్డం బుజ్జి తెదేపా నుంచి అనిత యనమల రామకృష్ణుడు తదితర ముఖ్య నేతలు అందరూ పాల్గొన్నారు. గడ్డం బుజ్జి మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం లో వైసీపీని కనిపించకుండా చేసి మనం కలిసి కట్టుగా పనిచేసి మనం నిలబెట్టిన వ్యక్తి ని దిగ్విజయంగాగెలిపించండి అని ఆయన కార్యకర్తలు నుద్దేశించి మాట్లాడారు ఇరుపార్టీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు యనమల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం కంచుకోటను మరలా మనం నిలబెట్టుకోవాలని అందరూ కార్యకర్తలు ఇరు పార్టీ వర్గాలు కష్టపడి పనిచేయాలని ఆయన అన్నారు.అనిత మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాలు పార్టీ తెదేపా అని నిత్యావసర ధరలు అన్నీ పెరిగాయాని రాజధాని నీటి ప్రాజెక్టు లు అలానే ఉన్నాయని బాబు వస్తే జాబులు వస్తాయని సమిష్టిగా పోరాడి విజయం ను అందించాలని కార్యకర్తలు ను కోరారు. నియోజకవర్గం లో రెండు పార్టీలు ముఖ్య నాయకులు కురందాసు నూకరాజు కొప్పిశెట్టి వెంకటేష్ జానకి శ్రీను పెంకులు రాజు పేదిరెడ్డి చిట్టిబాబు రాజబాబు వైబోయిన రమణ దేవర సత్య నారాయణ వినోద్ రాజు విలియం కేరి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రిజిస్ట్రార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పలు విభాగాలను రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఏయూ ఇంజనీర్స్ కార్యాలయం సందర్శించారు. కార్యాలయ పరిసరాలలో ఉన్న వ్యర్థాలను సత్వరం తొలగించాలని, మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం ఇంజనీర్స్ కార్యాలయంలో అధికారుల కార్యాలయాలను పరిశీలించారు. అవరమైన మరమ్మత్తులను చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు వర్సిటీలో జరుగుతున్న అభివృద్ది కార్యక్రమాలపైపలు సూచనలు చేసారు. ఇంజనీర్స్ కార్యాలయంలో దస్త్రాల నిర్వహణ స్వయంగా పరిశీలించారు.


విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179


# సమున్నత గౌరవం...శుభాకాంక్షల వెల్లువ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం సమున్నత గౌరవాన్ని సాధించడంతో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వర్సిటీలో నలుమూలల సంతోషాల వేడుకలు జరుపుకుంటున్నారు. వేడుకల్లో విదేశీ విద్యార్థులుసైతం భాగమవుతూ ఏయూ తమది అనే భావనతో ప్రపంచానికి చాటుతూ, ఏయూను సరికొత్తగా పరిచయం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తూ నాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ 3.74 సిజిపిఏ సాధించడంతో ఈ ఘన విజయాన్ని వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు ఆస్వాదిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా పడ్డ శ్రమకు ఫలితంగా నేడు కనిపించడం, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఏయూ నిలవడంతో సంతోషాలకు అవధులు లేకుండా ఉన్నాయి.

**ఆశీస్సుల వెల్లువ.....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం నాక్‌లో అత్యుత్తమ స్థానం సాధించిన విషయాన్ని వార్తాపత్రికల్లో చదివిన నగరానికి చెందిన డి.పార్వతి(87 సంవత్సరాలు) స్వయంగా ఏయూకు తన కుమారుడు డి.సాయి శివ ప్రసాద్ సహాయంతో వచ్చారు. వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని కలసి తన సంతోషాన్ని పంచుకుని,ఆశీస్సులు అందించారు. ఏయూ మరింత అభివృద్ధి




సాధించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం పలువురు విశ్రాంత ఆచార్యులు, ఏయూ విశ్రాంత ఉద్యోగులు సైతం వీసీ ప్రసాద రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.

**కళాశాలల్లో వేడుకలు....**

ఏయూ సాధించిన ఈ విజయాన్ని వర్సిటీలో ఘనంగా పండుగ వాతావరణంలో విద్యార్థుల సమక్షంలో వేడుకలు జరుపుకుంటున్నారు. ఏయూ ఫార్మశీ కళాశాలలో విద్యార్థులతో కలసి రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వేడుకల్లో పాల్గొన్నారు. టపాసులు కాల్చి కళాశాల బయట విద్యార్థులు సందడి చేసారు. ప్రధానంగా విద్యార్థులు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాస్కలను ధరించి, థ్యాంక్యూ వీసీ సార్ అంటూ నినాదాలు చేసారు. వుయ్ లవ్ ఏయూ అంటూ పెద్దెత్తున నినాదాలు చేసారు. అనంతరం న్యాయ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో సైతం ఇదే విధమైన ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. క్రీడా విభాగంలో విదేశీ విద్యార్థులే స్వయంగా చొరవ తీసుకుని కేక్ కట్‌చేసి, వేడుకలు జరిపి సంతోషాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, వి.విజయలక్ష్మి, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి, ఆచార్య ఎన్.విజయ్ మోహన్, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఆచార్య గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా ఫోటో స్పాట్....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా భవనం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో స్పాట్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆధునీకరించిన పరిపాలనా భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ సెల్ఫీ పాయింట్‌కు పెద్దసంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు వచ్చి ఫోటోలు తీసుకుంటూ దర్శనమిచ్చారు. వీటిని విద్యార్థులకు ఉపయుక్తంగా సైన్స్, ఆర్ట్స్, ఫార్మశీ, న్యాయ, ఇంజనీరింగ్ కళాశాలల వద్దకూడా ఏర్పాటు చేసారు.

విశాఖ సమాచారమ్

గురువారం 16-11-2023

# భారతీయ వైద్య వ్యవస్థ పై అభిప్రాయం

కొందరు మేధావులు చెప్పే విషయం ఏమిటంటే రాబోయే రోజుల్లో భారత వైద్య వ్యవస్థ పూర్తిగా ఫెయిల్ అవ్వబోతుంది.

దేశం మొత్తం మీద జరిగే సర్జరీల్లో 44% FAKE (అంటే అవసరం లేకున్నా చేయడం)

దేశంలో జరిగే మొత్తం హార్ట్ సర్జరీలో 55% FAKE

దేశంలో జరిగే 48 గర్భసంచి సర్జరీలు FAKE

దేశంలో జరిగే 47 క్యాన్సర్ సర్జరీలు FAKE

దేశంలో జరిగే 48 knee రీప్లేస్మెంట్ సర్జరీలు FAKE

దేశంలో జరిగే 45% C-సెక్షన్ సర్జరీలు FAKE

కొందరు పరిశోధకుల, మహారాష్ట్రలోని టాప్ 43 డాక్టర్స్ ను, కొంతమంది గవర్నమెంట్ అఫిషియల్స్ ను ఇంటర్వ్యూ చేయగా తెలిసిన విషయం ఏమిటంటే అక్కడి డాక్టర్స్ అంతా టార్గెట్ బేస్డ్ సర్జరీలు చేయటం. ఒక డాక్టర్ నెలకు ఎన్ని సర్జరీలు చేయాలి అనే లెక్క... ఒకవేళ టార్గెట్ రీచ్ కాకపోతే ఫేక్ సర్జరీలు చేసి పూర్తి చేస్తున్నారు. ఒక సీనియర్ డాక్టర్‌కు నెలకు కోటి రూపాయలు జీతం ఉంటుంది. దానికి తగిన టార్గెట్ నెలకు 1000 సర్జరీలు చొప్పున ఉంటుంది. అవి పూర్తి కాకపోతే నెల చివరలో వారి మీద విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. ఓపిలో పేషెంట్స్ కు ఫేక్ రిపోర్ట్స్ ద్వారా సర్జరీలు చేసి టార్గెట్ పూర్తి చేస్తారు. ఈ టార్గెట్ పూర్తి కాకపోతే సీరియస్ వార్నింగ్ ఇస్తారు లేదా ఉద్యోగం నుంచి తీసివేయడం కూడా జరుగుతుంది. డాక్టర్స్ కు వేరే మార్గం లేదు. మిడిల్ క్లాస్ ప్రజలు ఏదైనా పెద్ద సర్జరీకి దొరికితే ఇక వాళ్ల పని అంతే. అందువల్ల ఈ మిడిల్ క్లాస్ ప్రజలు హాస్పిటల్ ఖర్చులు తట్టుకోలేకనే పేదవారు అయిపోవటం కటిక వాస్తవం. ఈ ఊబి నుంచి తప్పించుకోవడం ఎలా అంటే హెల్త్ ఇన్సూరెన్స్ అంటారు, మళ్ళీ అందులో కూడా ఒక రకమైన దోపిడీ ఉంటుంది. Knowledge ఉన్నవాళ్లకు ఒక రకం లేని వాళ్ళకు ఒక రకం. ఇందులో ఇంత తతంగం జరుగుతున్న మన దేశీయ ఆయుర్వేదాన్ని మాత్రం ప్రచారం చేయరు, ప్రోత్సహించరు.

ఒక ప్రముఖ దినపత్రిక రిపోర్ట్స్ ప్రకారం

SCAM No 1: **చనిపోయిన పేషెంట్స్ కు వైద్యం:** చనిపోయిన మనిషిని బ్రతికున్నట్లుగా సర్జరీలు చేసి మధ్యలో చనిపోయాడు అని అబద్ధం చెబుతున్నారు. ఉదాహరణ బ్రెయిన్ డెడ్ వంటివి. ఈ విషయాలు స్వయంగా పట్టుబడ్డ ఆ డాక్టర్స్ చెప్పినవే...

SCAM No 2: **అవయవ దోపిడి:** దేశంలో ఏడాదికి రెండు వేల కిడ్నీలు అమ్మబడుతున్నాయి. ఇవన్నీ వాళ్లు అమ్మినవి కాదు. మోసపూరితంగా దొంగిలించబడినవి ఎన్నో. అందులో ఎక్కువగా ఉద్యోగం వచ్చిందని మెడికల్ చెక్ అప్ అని తీసుకెళ్లి మనిషికి తెలియకుండా మందు ఇచ్చి కిడ్నీలు దొంగలించేవి కూడా ఉన్నాయి. Eg. New Delhi లో ఉన్న Fortis hospital అందులో ఒకటి. మన దేశంలో ఎన్నో ఆర్గన్ ట్రాఫిక్ రాకెట్లు ముఠాలు దొరికాయి. ఇలా దేశంలో సంవత్సరానికి ఇవి వేలలో జరుగుతున్నాయి. ఈ హాస్పిటల్స్ ని కాపాడడానికి వాటి వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉంటుంది. వీటిని లీగల్గా రక్షించడానికి పెద్ద పెద్ద లాయర్స్ ఉంటారు. పదవిలో ఉన్న పెద్ద పెద్ద లీడర్స్ అండ ఉంటుంది. వీళ్ళని ఎదుర్కోవటం సామాన్యుడి తరం కాదు.

SCAM No 3: **వైద్య సిఫారసు:** ఇది మేజర్ గా జరిగే స్కాం. పల్లెలలో ఉన్న RMPలు కొందరు డాక్టర్లను సూచిస్తారు. కొందరైతే వారే స్వయంగా తీసుకెళ్లి కొన్ని హాస్పిటల్స్ లో వైద్యానికి చేరుస్తారు. వీళ్లకు పేషెంట్స్ కట్టిన ఫీజుల్లో 30 నుంచి 45 శాతం వరకు కమిషన్ ఉంటుంది.

SCAM No 4: **వైద్య పరీక్షల స్కామ్:** మనకు అవసరంలేని టెస్టులు అన్నీ కూడా రాసి వాటిలో కొంత పర్సెంటేజీలు ఆయా డాక్టర్స్ పొందుతారు. ఇండియాలో ఉన్న ఒక లక్షకు పైగా డయాగ్నస్టిక్ సెంటర్లలో కేవలం వెయ్యి మాత్రమే ప్రభుత్వ గుర్తింపు పొందినవి ఉన్నాయి.

SCAM No 5: **బ్రాండ్ మందుల స్కామ్:** డాక్టర్లు స్వయంగా ఫలానా ఫలానా మెడికల్ షాప్ కు లేదా ఫలానా కంపెనీ అని రాస్తారు. ఒక news article ప్రకారం. ఉదా: SUN Pharma. Glenmark, అనే ఫార్మా కంపెనీలు డాక్టర్లకు ప్రతి ఏటా 1000 కోట్లు విలువ చేసే విదేశీ టూర్లు, ఇతర లగ్జరీ వస్తువులను ఇస్తున్నాయి. కొన్ని హాస్పిటల్స్ ఫార్మా కంపెనీలకు అగ్రిమెంట్లు చేసుకుంటాయి. ఇవి ఆ కంపెనీలో తక్కువ ధరకు కొనుగోలు చేసి 15 నుంచీ 20 రెట్లు ఎక్కువ ధరకు పేషెంట్లకు అమ్ముతాయి.

దీన్ని బట్టి మనకు ఏం అర్థమైంది. ఇంతలా పేట్రేగిపోయిన ఆధునిక వైద్య వ్యవస్థ ఆయుర్వేదాన్ని ఎందుకు బ్రతకనిస్తుంది?

పై సమస్యలు అన్నింటికీ ఒకే ఒక మందు భారతీయ సాంప్రదాయ వైద్య విధానం అయిన ఆయుర్వేదాన్ని ఫాలో అవటం. అంటే ఆహార విహార పానీయాలను సరి చేసుకోవడం. ఆయుర్వేదం అంటే ఆయుష్షు ను పెంచే వేదం (సైన్స్), అనగా దీనిని రోగం రాకముందు తక్కువ మోతాదులో తీసుకుంటే చాలు భవిష్యత్తులో ఎలాంటి రోగాలు దరిచేరవు, మరియు రోగం వచ్చినాక కూడా దీనిని కాస్త ఎక్కువ మోతాదులో తీసుకుంటే చాలు అవసరం ఎటువంటి మొండి రోగమైనా మూలాలతో సైతం సమూలంగా తోక ముడవవల్సిందే, అది కూడా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండానే.. ఎందుకంటే!. ఆయుర్వేదం అంటేనే అధిక పోషకాలు కలిగిన గొప్ప పౌష్టికాహారం కాబట్టి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-Central-WAT-48-2023, తేది: 08.11.2023

పని పేరు: వాల్తేరు డివిజన్‌లో K.K లైను పైన ADEN/అరకు (ARK) వారి పరిధిలో EX. కొత్తవలస నుండి బొర్రాగుహలు స్టేషన్ను(బ్లాక్ సెక్షన్స్ కొత్తవలస (KTV)-మల్లివీడు (MVW), లక్కవరపుకోట (LVK)-శృంగవరపుకోట (SUP), బొడ్డవర (BDVR)-శివలింగపురం (SLPM), శివలింగపురం (SLPM)-TXD & TXD చిమిడిపల్లి (CMDP) రిటైనింగ్ వాల్స్, టో వాల్స్ వగైరా ఏర్పాటుతో ప్రస్తుతమున్న ట్రాక్ యొక్క సెస్సు రిపేర్లు.

సుమారు పని విలువ: ₹1,44,93,743.88.

బయానా: ₹ 2,22,500/-.

పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 05.12.2023న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http:// www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-774/O/23-24

## రేగుపాలెంలో జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ భారతదేశంలోని అన్ని గృహాలకు 2024 నాటికి వ్యక్తిగత గృహ కుళాయి కనెక్షన్ల ద్వారా సురక్షితమైన, తగినంత త్రాగునీటిని అందించడానికి ఉద్దేశించబడిన జల్ జీవన్ మిషన్ పనులను మండలంలో రేగుపాలెం గ్రామ పంచాయతీ నందు బుధవారం నాడు గ్రామ సర్పంచ్ రాజానా మహాలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి కొళాయి కనెక్షన్‌ను ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రతి గృహానికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి సురక్షిత మంచినీటిని అందించి తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్నామన్నారు. అలాగే నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## డిసెంబర్ 31 వరకు సంరక్షణ కార్డులు జారీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** మాడుగుల మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పశువులు, గొర్రెలు, మేకలు కలిగిన రైతులందరికి ఆరోగ్య సంరక్షణ కార్డులు మంజూరు చేస్తున్నట్టు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు బుధవారం ఒక ప్రకటన లో తెలియజేశారు. ఇందులో భాగంగా కే జే పురం, మాడుగుల కోడూరు, శంకరం గ్రామాలలోని కొంత మంది రైతులకు ఆరోగ్య సంరక్షణ కార్డులు జారీ చేశారు.

## ముద్దుర్తి లో ధర్మ శ్రీ ఇష్టా గోష్టి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం ముద్దుర్తి గ్రామంలో కార్యకర్తలతో బుధవారం ఉదయం జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తూ. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ పరిస్థితి సమీక్షించి జరుగుతున్న అభివృద్ధిపై చర్చించారు. కార్యకర్తలు నాయకులు గడపగడపలో అభివృద్ధి వివరించాలన్నారు.

## వైసీపీని ఓడించకపోతే రాష్ట్రం అంధకారమే



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించకపోతే రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోతుందని జనసేన టిడిపి నాయకులు స్పష్టం చేశారు. బుధవారం చోడవరంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఒకసారి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రం అధోగతిపాలయందని, మరోఅవకాశం ఇస్తే అంధకారమేనని వారన్నారు. ఈ సందర్భంగాజనసేన ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్, నియోజకవర్గం ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడారు.

## మెహెర్ ప్రభు పల్లకి ఊరేగింపు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శనివారం సాయంత్రం 4 గంటలకు మెహెర్ మన్ మందిర్(గాజువాక కేంద్రం) నుండి మెహెర్ ప్రభు పల్లకి ఊరేగింపు మెహెర్ నగర్ పుర వీధుల్లో తిరుగుతూ పాత గాజువాక వరకు జరుగుతుంది.ఈ ఊరేగింపులో ప్రత్యేకత ఉత్తర ప్రదేశ్ లోని హమీర్ పూర్ జిల్లా నుండి బాబా ప్రేమికులుచే మెహెర్ ప్రభు బ్యాండు మెహెర్ నామ సంకీర్తనంతో వాయించబడును.ఈ హృద్యమైన వాద్యం,హృదయ స్పర్శిత వాద్యం అందరి హృదయాలను అలరించి పరవశింపజేసే హమీర్ పూర్ వాద్యం.అలాగే ఏడు రంగుల జెండాలతో శోభాయమానంగా జరగబోతున్న ఈ ఊరేగింపులో పాల్గొని మెహెర్ బాబా వారి ప్రేమాశీస్సులు పొందగలరని విజ్ఞప్తి.పల్లకి ఊరేగింపు సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మెహెరుని అనుగ్రహాన్ని పొందగలరు.

## ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన ఒడిశా బృందం

**విజయనగరం:** జిల్లాలో ప్రకృతి వ్యవసాయం జరుగుతున్నటువంటి గ్రామాలలో ఒడిస్సా రాష్ట్రం నుండి ఆదర్శ రైతులు మరియు అధికారుల యొక్క బృందం ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులు తాలూకా భూములు ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్నటువంటి పంటలు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి ఆదర్శ రైతులు ఏటీఎం మోడల్స్ దేశవాళీ వరి రకాలు అలాగే మహిళా సంఘాలు సామూహికంగా చేస్తున్నటువంటి ఇన్పుట్స్ కషాయాలు వీటన్నిటిని సందర్శించడం కోసం ఓడిస్సా రాష్ట్రం నుండి బృందం రావటం జరిగింది. బొండపల్లి మండలంలో జి.పి అగ్రహారం గ్రామాల్లో ఈ బృందం పర్యటించడం జరిగింది ప్రకృతి వ్యవసాయ రైతులతో మాట్లాడటం జరిగింది. వీళ్ళ చూసి చాలా ఆనందం వ్యక్తం చేయడం జరిగింది ఒడిస్సా రాష్ట్రంలో కూడా ఇదే తరహాలో గోఆధారిత ప్రకృతి వ్యవసాయం చేయటానికి ఆ బృందం చాలా ఇన్స్పిరేషన్ అయ్యి చేయటానికి ముందుకు రావడం జరిగింది అలాగే ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్నటువంటి ప్రకృతి వ్యవసాయం గురించి వాళ్ళు చాలా బాగా సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ రాష్ట్రంలో కూడా కంటిన్యూ చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డిపిఎంయు టీం మెరిసి సులోచన గారు నీలిమ గారు రమేష్ గారు సూర్యారావు అలాగే అలాగే దేవుపల్లి యూనిట్స్ సిబ్బంది రైతులు రైతులు అందరూ పాల్గొనడం జరిగింది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



**పాడేరు/అరకు, (విశాఖ సమాచారమ్):** గిరిజనులు ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సు కోసం కేంద్ర రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. బుధవారం బిర్సా ముండా జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్, విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్నిగవర్నర్ అరకులో లాంచనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమాన్ని జార్ఖండ్ రాష్ట్రంలోని కుంతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రారంభించగా, అరకు నుండి ఆహుతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా బ్రిటిష్ వలస వ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారని, విప్లవం కోసం పిలుపునిస్తూ బ్రిటిష్ అణచివేతకు వ్యతిరేకం గా ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. జన్ జాతీయ గౌరవ్ దివస్ ను గిరిజన సమాజాల అద్భుత చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేసుకోవడానికి, పరిరక్షించడానికి, భారతీయ విలువలు, ఆతిథ్యం, జాతీయ అహంకారాన్ని పెంపొందించడానికి గిరిజనులు చేస్తున్న కృషిని గుర్తించడానికి జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బ్రిటీష్ పాలకులు గిరిజనుల భూముల దోపిడీకి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసిన భగవాన్ బిర్సా ముండా ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పి0చారు. ఈ రోజు జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్న0దున జార్ఖండ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేసారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటాన్ని సాగించిన మన విప్లవ స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా ఈ సందర్భంగా స్మరించుకుందామని గవర్నర్ కోరారు. 1882 మద్రాసు అటవీ చట్టం అటవీ ఆవాసాలలో ఆదివాసీల స్వేచ్ఛా సంచారాన్ని పరిమితం చేసిందని, వారి జీవన విధానానికి ముప్పు కలిగించే 'పోడు' అని పిలువబడే వారి సాంప్రదాయ వ్యవసాయాన్ని ఆచరించకుండా వారిని నిరోధించిందని, ఆ చట్టానికి ప్రతిస్పందనగా బ్రిటిష్ వారిని అల్లూరి సీతారామరాజు వ్యతిరేకించారని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం 1.54 లక్షల మంది అర్హులైన గిరిజన రైతులకు 3.23 లక్షల ఎకరాల అటవీ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించడం, మారుమూల గిరిజన ప్రాంతాల్లో 1,087 కి.మీ మేర రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడం గొప్ప విషయాలని కొనియాడారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన 28 ఏకలవ్య పాఠశాలల్లో, 24 గిరిజన ప్రాంతాల్లోనే స్థాపించ బడ్డాయన్నారు. ఈ సందర్భంగా మారుమూల పై.హెచ్.సి ధారకొండకు రెడ్ క్రాస్ ద్వారా అందజేసిన అంబులెన్స్ ను గవర్నర్ ప్రారంభించారు.

ప్రసంగానికి ముందుగా ఆహుతులను తెలుగులో సంభోదించి అందర్నీ ఆకర్షించారు. మరో రెండు వాక్యాలు తెలుగులో మాటాడి ఆంగ్లంలో ప్రసంగాన్ని కొనసాగించారు.

సభా ప్రాంగణానికి చేరుకునే ముందు సభాస్థలిలో ఒక మొక్క నాటి అనంతరం వన్ ధన్ మార్ట్, జిసిసి, ఉజ్వల యోజన, సికిల్ సెల్ అనీమియా పరీక్ష కేంద్రం, చాయాచిత్ర ప్రదర్శన స్టాళ్లను తిలకించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు ఐటిడిఎ తరపున జ్ఞాపికను బహూకరించారు.

రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, హక్కులు పరిరక్షణకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. స్వాతంత్ర సమర యోధులు భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని గిరిజనాభివృద్ధికి ఇంకా మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రధాన మంత్రి యోచన చేస్తున్నారని చెప్పారు. బిర్సాముండా ఆదివాసీల హక్కులు కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసారని చెప్పారు. దేశంలో 115 గిరిజన జిల్లాలు ఉన్నప్పటికి అల్లూరి సీతారామ రాజు జిల్లాకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిధిగా విచ్చేసారని చెప్పారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడుపట్టాలిచ్చి కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు రూ.13 వేల ఐదు వందలు రైతు భరోసా అందిస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజి నిర్మాణం చేసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీలో కాఫీ సాగు, గిరిజన రైతులకు అటవీ హక్కుపత్రాలు పంపిణీ, రైతు భరోసా, ఉపాధి హామీ పనులు, రహదారుల నిర్మాణాలు, గృహ నిర్మాణ పథకాలను లబ్దిదారులకు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో మూడు ప్రచార వాహనాలు 430 గ్రామ పంచాయతీలలో పర్యటిస్తాయని చెప్పారు. జిల్లాలో 87 శాతం గిరిజన జనాభా ఉన్నారని చెప్పారు. 2.50 లక్షల మంది పివిటిజి గిరిజనులున్నారని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. గిరిజన సంస్కృతి సాంప్ దాయాలను పరిరక్షించుకోవాలని చెప్పారు. స్వాతంత్ర సమర యోధులు, బిర్సాముండా గురించి గిరిజన విద్యార్థులకు అవగాహన పెంచుకోవాలని అన్నారు.పివిటిజిలకు సిసిడిపి పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు.

అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ నియోజక వర్గంలో రూ.600 కోట్లతో 317 రోడ్లు నిర్మించామని చెప్పారు. ఇంజరి, బూసిపుట్టు, గిన్నెలకోట, కుంతుర్ల వంటి మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించామని చెప్పారు. డుంబ్రిగుడ మండలంలో రూ.17 కోట్లతో మూడు వంతెనల నిర్మాణాలు చేసామన్నారు. రెండువందల సెల్ టవర్లను నిర్మించి మారుమూల గ్రామాలకు కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించామన్నారు. కొత్తగా డి ఎస్ సి ని నిర్వహించాలని కోరారు.

పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి మాట్లాడుతూ గిరిజన మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నాయని చెప్పారు. గిరిజన సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని చెప్పారు. పోడుపట్టాలు, ఉజ్వల్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జే. మురళి, సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పి ధీరజ్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ సహాయ సంచాలకులు మహమ్మద్ సఫి, ట్రైకార్ డైరెక్టర్ ఇ. రవీంద్రబాబు, ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారులు వి.ఎస్. ప్రభాకర్ రావు, ఎం. వెంకటేశ్వర రావు, డిఆర్ఓ పి. అంబేద్కర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "వి లు వ లు"

మానవతా విలువలు మంట కలుస్తున్నాయి. మానవ మాత్రులలో స్వార్థం తాండవిస్తోంది.

విలువలకు తిలోదకాలు. విలువలకు ప్రాధాన్యత ఇవ్వక పోగా విమర్శలకు వెనుకాడని జనం వైనం.

అంతటా ఇదే పరిస్థితి. వృత్తిలో, వ్యాపారంలో, పనిలో, చదువులో, విద్యాలయాల్లో, వైద్యం లో, ఎటు చూసినా కానరాని విలువలు.

పాలకులలో, న్యాయ వ్యవస్థలలో, కొందరి తీర్పులలో ప్రజల తీరు తెన్నులలో విలువలు ఏవి?

ఉద్వేగం, వితండ వాదం విమర్శనాత్మకం విలువలకు పాతర.

సద్విమర్శలు చేసేవారు నేడు కరువు. విలువలు ఓటరు లోనూ లేవు, పాలకులలోనూ అంతకన్నా లేవు.

విలువలకు నోచుకోని మానవ జీవితాలు అంతటా తారసపడుతున్నాయి. ఈ పరిణామాలు అనర్ధాలకు మూలం, అవివేకం,

అంతరాత్మను చంపుకోవడం ఆత్మావలోకనం ఎవరిలో లేదు.

లోకం పోకడ అనుకోవాలా! మానవ మాత్రులలో సద్బుద్ధి కలుగదా! తీరు మారదా!

విలువలు పాటిస్తూ ప్రాధాన్యత నివ్వరా! ఎవరెన్ని ప్రవచనాలు చెప్పినా మార్పుకు నోచుకోవా మానవా!

డా. నండూరి రామకృష్ణ,

## పాఠశాలలో ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో ప్రభుత్వ ఆదేశాలమేరకు పెదబోదుగల్లం హైస్కూల్ లో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా రెండవరోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా ఉదయం హెచ్. ఎమ్. సీహెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, పాఠశాల గ్రంథాలయంలో ఉన్న 2050 పుస్తకాలను ప్రదర్శనగా ఉంచారు.గ్రంథాలయంలో గల పుస్తకాల జాబితాలను విద్యార్థులు అవగాహన కల్పించుకున్నారు. పాఠశాల గ్రంథాలయంలో ఉన్న,దేశ నాయకుల చరిత్రలు,కథల పుస్తకాలను,గణిత, విజ్ఞాన శాస్త్రమునకు చెందిన ఎన్నో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రతీరోజు వాటిని కొంచెం సమయం వెచ్చించి సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన పలువురుని ఆకట్టుకుంది.అనంతరం గ్రామీణ వాతావరణం, ప్రపంచశాంతి అనే అంశాలపై చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, కుమారి, రమేష్ బాబు, శ్రీదేవి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగుండం చెరువు అభివృద్ధి పనులు పరిశీలన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ద్వారా రూ.85లక్షల రూపాయల వ్యయంతో కొమ్మాయిగుండం చెరువు ఆధునీకరణ,చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) మంగళవారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ డి ఈ ఈ కె.వీరయ్యను నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకుని,త్వరితగతిన పనులు పూర్తి చేసి వాకింగ్ ట్రాక్ ను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర,వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, కౌన్సిలర్ శ్రీను,పిల్లా కనకమణి త్రినాధ్,సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి 10వ వార్షికోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం కూడలి లో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి 10వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ అన్నసంతర్పణ లో సుమారు 6000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఆలయ కమిటీ భక్తులు సౌకర్యార్థం అధిక సంఖ్యలో కౌంటర్లు, మహిళలకు, స్వాములకు, విద్యార్థులకు ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేశారు.

## రాష్ట్ర రాజకీయాలు శాసించే బీసీలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర రాజకీయాలను శాసించే బీసీలకు చట్టసభల్లో ప్రాధాన్యతను ఇవ్వకుండా నాలుగు దశాబ్దాలుగా అన్ని రాజకీయ పార్టీలు అణచివేత గురి చేస్తున్నాయని అనకాపల్లి సన్ కాస్ట్ హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మొల్లి రమణబాబు వెల్లడించారు.

ఈ సందర్భంగా బీసీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అధిక శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఒక్కొక్క పార్లమెంటరీ పరిధిలో నాలుగు నియోజకవర్గాలలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా బీసీలకు కేటాయించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే తమకు అధిక ప్రాధాన్యతనిస్తుందో ఆ పార్టీకే తమ బీసీలు మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లకు సంబంధించి నాలుగున్నర ఏళ్ల గడుస్తున్నప్పటికీ ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని బీసీ కార్పొరేషన్ లకు నిధులు కేటాయించా లని, బీసీలకు పార్లమెంటు పరిధిలో నాలుగు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థు లుగా బీసీలును కేటాయించే విధంగా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకో వాలని కోరారు.

బీసీలకు అన్యాయం చేయాలని చూసిన పార్టీలు వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లా కార్యదర్శి పిల్లల శంకర్, ప్రధాన కార్యదర్శి కొండ్రపు కృష్ణం నాయుడు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జగ్గప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు, మాజీ సర్పంచ్ రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ధాన్యం కుప్పల రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వెళ్లి మండలం సుంకరమెట్ట పంచాయతీ దుక్కగుడ గ్రామానికి చెందిన సిహెచ్. గురుమూర్తి, కొర్రా కొండ , కొర్రా రాము, పొట్టంగి ముద్దు, కుటుంబాలకు చెందిన వారి కుప్ప అగ్ని ప్రమాదానికి గురి అయింది.

అగ్ని ప్రమాదానికి గురి అయిన వారి కుప్ప కాలిపోయిన ఒక్కొక్క రైతులకు లక్ష రూపాయలు చొప్పున చెల్లించాలి

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, గెమ్మెలి చినబాబు (సుంకర మెట్ట సర్పంచ్) అరకు వేలి మండలం సుంకర మెట్ట పంచాయతీ దుక్కగుడ గ్రామగిరిజన రైతులు రాత్రి పగలు రెక్కల కష్టాలు తో కష్టపడి పండించిన వరి పంట కళంలో కుప్ప వేసి ఉన్నపుడు తేది:14-11-2023 తెల్లవారుజామున గ్రామస్తులు చూసే సరికి మొత్తంగా వరి అగ్నిమంటకి వరి (ధాన్యం)కాళీ బుడిద కావడం తో దుక్కసాగరంలో మునిగి పోయారు ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక్కొక్క కుటుంబానికి లక్షరూపాయి ఆర్థిక సహాయం చేయాలి. సుమారు 150 ధాన్య బస్తాలు మొత్తం అగ్నికి ఆహుతి అయిన విషయం ఆకుటుంబని తీవ్ర-నష్టం జరిగింది. తక్షణమే సంబంధించిన అధికారులు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు గెమ్మెలి చినబాబు (సుంకర మెట్ట సర్పంచ్) పంచాయతీ సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ గురుమూర్తి,పాంగి నాని బాబు, పి.శశికళ సుబ్బారావు సిహెచ్.కేశవ, డిమాండ్ చేయడం జరుగుతుంది.

## ప్రపంచ రసాయనశాస్త్ర వారోత్సవాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాలలో ప్రపంచ రసాయన శాస్త్ర వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ జోసెఫ్ ఉమెన్స్ కళాశాల కెమిస్ట్రీ విజిటింగ్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ మంగవేణి ప్రారంభించి, కెమిస్ట్రీ మన రోజువారి జీవితాల్లో ఎలా ఉపయోగపడుతుంది వాడే వస్తువు చేసే పని మీద కెమిస్ట్రీ ప్రభావం ఎలా చూపుతుందో సవివరంగా విద్యార్థులకు వివరించారు. ఒక పదార్థం మరొక పదార్థంతో సంయోగం చెందినప్పుడు ఏమవుతుంది? ఒక పదార్థం శక్తితో కలిసినప్పుడు ఏమవుతుంది? ఒక పదార్థం ఇంకొక పదార్థంగా ఏ ఏ సందర్భాల్లో మారుతుంది? ఇటువంటి ప్రశ్నలకు సమాధానాలు రసాయన శాస్త్రంలో దొరుకుతాయని కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కెమిస్ట్రీ డిగ్రీ వలన విద్యార్థులకు వివిధ ఫార్మాసిటీ కంపెనీలలో మరియు డాక్టర్స్ రెడ్డీస్ , దివీస్ ల్యాబ్ లలో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. అనంతరం వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులకు క్విజ్ పోటీలు మరియు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకు రాలు శ్రీమతి ముబీన్ బేగం గారు, బి.ఎస్.సి. విభాగ అధిపతి పద్మజ అధ్యాపకులు అధ్యాపకేత సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భోగ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మంత్రి గుడివాడ అమర్ నాథ్ అధ్వర్యంలో అనకాపల్లి గవరపాలెం కోటవీధిలో వెలసిన శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానములో కార్తీక మాసంలో ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆలయంలో విలేకరుల సమావేశంలో ఆళ్ల మాట్లాడారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయంలో కొలువైన శ్రీ సర్వకామదాంబ అమ్మవారి శరన్నవరాత్రులు అత్యంత గణంగా నిర్వహించటం జరిగిందని అదేవిధంగా శ్రీ భోగలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాస మహెూత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు అందులో భాగంగా స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకము లు, లక్ష పత్రి పూజలు, తొలి సోమవారం తిమ్మాపాత్రుని చక్రవర్తి సారధ్యంలో శివుని స్తుతిస్తూ భక్తి గీతాలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్ల తెలిపారు అయ్యప్పస్వామి భక్తులచే భారీ అంబలం పూజలు, పోలి పాడ్యమి రోజున భక్తుల సహకారముతో భారీ అన్న సమారాధన , కార్తీక మాస నాలుగు సోమవారాలు కొలాటములు, జానపద నృత్యాలు, స్వామి వారి కి ప్రత్యేక అలంకరణలతో దేదీప్య మానంగా కార్తీక మాస వేడుకలు జరిపిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు అన్నారు. అలాగే భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా మంచినీరు సదుపాయం, ప్రసాద సదుపాయం, క్యూ లైన్లు , తో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తలు కొణతాల కృష్ణం రాజు, వాసూపల్లి తాతయ్యలు, కాండ్రెగుల రాము, కొణతాల అప్పాజీ త్రినాధరావు, శింగంపల్లి రాజేశ్వరి నాగరాజు, మేలిపాక దుర్గాఈశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు

## ఆ మెసేజ్‌లను నమ్మొద్దు: గుంటూరు ఎస్పీ ఆరీఫ్ హఫీజ్




గుంటూరు జిల్లా పార్ట్ టైం జాబ్ పేరుతో వచ్చే మెసేజ్లను నమ్మొద్దని గుంటూరు SP ఆరీఫ్ హఫీజ్ మంగళవారం సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పించారు. యూట్యూబ్ వీడియోస్ లైక్ చేయాలని, హెూటళ్ల రివ్యూ రాయాలంటూ సైబర్ నేరగాళ్లు సంప్రదిస్తారన్నారు. అలా చేస్తే మన ఖాతాల్లో చిన్న మొత్తంలో నగదు వేసి నమ్మిస్తారని చెప్పారు. ఆపై పెయిడ్ టాస్క్ పేరుతో రూ.లక్షలు కాజేస్తారని హెచ్చరించారు. సైబర్ మోసాల బారిన పడితే వెంటనే తమను సంప్రదించాలన్నారు.

## కోలా గురువులు నుండి నన్ను నా భూమిని రక్షించండి... చింతకాయల ముత్యాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ముత్యాలమ్మ పాలెం, చీపురుపల్లి తూర్పు ఖండం సర్వేనెం.. 332/1ఏ ఎకరా విస్తీర్ణం గల భూమిని చింతకాయల ముత్యాలు పేరున రెవిన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చి ఉన్నారని ముత్యాలు తెలిపారు. ఆ భూముల సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నానని ఈనెల 14న విశాఖపట్నం కి చెందిన డిసిసిబి చైర్మన్ కోలా గురువులు ఆదేశాల మేరకు వారి అనుచరులు బొంది అచ్చయ్య అధికారులను అడ్డం పెట్టుకొని తనపై దౌర్జన్యం చేస్తున్నారని, తన భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ముత్యాలు తెలిపారు. తమపై తప్పుడు కేసులు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తనని తన భూమిని కోలా గురువులు వారి అనుచరుల నుండి కాపాడాలని బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

## జగనే ఎందుకు కావాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 13 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనేప్రచార కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ ప్రారంభించారు తొలుతగా వైసిపి పార్టీ పతాకాన్ని ఎగరవేసి వార్డులో గడపగడపకు వెళ్లి పార్టీ పతాకాన్ని ఆయా ఇళ్ళపై ఎగరవేసి ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి స్థానికులకు మన జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి, అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గతప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాడు- నేడు కార్యక్రమం ద్వారా వచ్చిన మార్పులను గమనించాలన్నారు. ఆర్థిక ప్రగతిలో గత ప్రభుత్వంలో ఏ విధంగా ఉన్నాము మన ప్రభుత్వంలో ఏ విధంగా ఉన్నాం అన్న విషయాన్ని గడపగడపకు చాటి చెప్పాలని అన్నారు. నియోజకవర్గానికి సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ... మరల కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.సీఎం జగన్ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని, అందుకే మళ్లీ సీఎంగా వైఎస్ జగనే కావాలని ఎంవివి అన్నారు. చంద్రబాబు హయాంలో 17వ స్థానంలో ఉన్న విద్యా వ్యవస్థ.. సీఎం జగన్ పాలనలో 3వ స్థానంలో ఉందని పేర్కొన్నారు.అవినీతి లేని పాలన సీఎం జగన్ అందిస్తున్నారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా పాలన అందిస్తున్నందుకు మళ్లీ సీఎంగా జగన్ కావాలి. కరోనా కష్టకాలంలో అన్ని రాష్ట్రాలకన్నా మిన్నగా అందరికి మేలు చేశారు. జీడీపీ వృద్ధి రేటులో ఏపీని భారతదేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ను నంబర్‌వన్‌గా నిలబెట్టారు.అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు 13వ వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా నలుమూలల నుంచి బయలుదేరిన ఎం.వి.ఆర్ ఉచిత తీర్థయాత్ర బస్ లు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున నిత్య తీర్థయాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా ఎలమంచిలి నియోజవర్గం లోని తిమ్మరాజపేట గ్రామం నుండి ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్ర బస్ బయలుదేరింది.ఈ మేరకు సేవాపరుడు ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక భక్తులతో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ దర్శనములకు బస్ లు బయలు దేరాయి.దీనిలో భాగంగా, ఈ యాత్రలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం పూట అల్పాహారం మరియు మధ్యాహ్నం భోజనం సదుపాయంతో పాటు రాత్రి వేళకి కూడా అల్పాహారం ను సమకూర్చినారు. దానికి తోడు ఎక్కడికక్కడ తాగు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, సంజూ బాబు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 17 నుంచి తెరుచుకోనున్న శబరిమల అయ్యప్ప ఆలయం



నవంబర్ 17న ప్రారంభమయ్యే వార్షిక మండలం-మకరవిళక్కు పండుగతో శబరిమలలోని ప్రసిద్ధ అయ్యప్ప స్వామి ఆలయం తెరవనున్నారు. పాతానంతిట్ట జిల్లాలోని లోతైన అడవులలో ఉన్న ఈ కొండ పుణ్యక్షేత్రం, దాని ప్రాంగణం మలయాళ మాసం వృశ్చికం మొదటి రోజు శుక్రవారం నుంచి రెండు నెలల పాటు అయ్యప్ప నామస్మారణతో ప్రతిధ్వనించనుంది. అయ్యప్ప ఆలయంలో వార్షిక పుణ్యస్నానాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవస్వామ్ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ తెలిపారు.

భక్తులందరికీ సురక్షితమైన, సాఫీగా తీర్థయాత్ర జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు వివరించారు. పండుగ సన్నాహాలను సమీక్షించడానికి ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో సహా ఆరు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయని పేర్కొన్నారు. శబరిమల, పంబాలో పారిశుధ్య పనుల్లో నిమగ్నమైన 'విశుధి సేన' సభ్యుల రోజువారీ వేతనం రూ.450 నుంచి రూ.550కి పెంచామని తెలిపారు. వారి ప్రయాణ భత్యాన్ని కూడా రూ.850 నుంచి రూ.1000కు పెంచామన్నారు.

ఆలయ సముదాయం సన్నిధానం వద్ద రద్దీని నిర్వహించడానికి ఈ సీజన్‌లో డైనమిక్ క్యూ కంట్రోల్ సిస్టమ్ ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. రద్దీ గురించి భక్తులకు తెలియజేయడానికి నిలక్కల్, పంపా మరియు సన్నిధానంలో వీడియో వాల్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు రాధాకృష్ణన్ తెలిపారు. ఈ సంవత్సరం "ఈ-కానిక్క (ఈ-అర్పణ)" సదుపాయాన్ని మరింత సమగ్రంగా రూపొందించినట్లు తెలిపారు. . పంపా-సన్నిధానం మధ్య మార్గంలో 15 చోట్ల అత్యవసర ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఇతర పుణ్యక్షేత్రాల నిర్వాహకులు శబరిమల భక్తులతో తమ వివిధ సౌకర్యాలను పంచుకోవాలని ఆయన కోరారు. శబరిమల యాత్రను యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి తెలిపారు. ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, ఆహార భద్రత, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ వంటి వివిధ విభాగాల మూడు సన్నాహాలు పూర్తయ్యాయి. రాష్ట్ర పోలీస్ చీఫ్ డా. షేక్ దర్వేష్ సాహిబ్ నేతృత్వంలో రేపు పంపాలో భద్రతకు సంబంధించి సమావేశం జరగనుంది. లీగల్ మెట్రాలజీ, సివిల్ సప్లయిస్, రెవెన్యూ, హెల్త్ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కలెక్టర్ నేతృత్వంలోని స్క్వాడ్ నియోజకవర్గ కార్యకలాపాలకు సిద్ధమైంది.

జిల్లా కలెక్టర్ సమగ్ర అధ్యయనాల అనంతరం నిత్యావసర వస్తువుల స్థిర ధరల జాబితాను విడుదల చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు విడుదల చేసిన జాబితాను ఐదు భాషల్లో ప్రచురించారు. వీటిని యాత్రికులకు స్పష్టంగా ప్రదర్శించి, అధిక ఛార్జీలు వసూలు చేయకుండా అధికారులు చూస్తారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. SANDT_REPL_GIPIPES_CABLE

పని పేరు: వాల్తేరు (WAT) డివిజన్‌లో ML KK లైను సెక్షన్ నందు గిర్డర్ వంతెనలు వద్ద G.I పైపులు, కేబుల్స్, & M.S ఛానల్స్ యొక్క రిప్లేస్‌మెంట్ చేయుట.

ప్రకటిత విలువ: ₹ 50.40.574/-.

బయానా: ₹ 1,00,800/-. పూర్తి చేయు కాలం: 12 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 17.11.2023

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 01.12.2023న 1500 గంటలు.

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టీ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి సమాచారం మరియు సవరణ లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-778/O/23-24


# జగన్ ఘనకార్యాలకు ఈ ఒక్క ఫొటో చాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏపీ సీఎం జగన్‌పై తెదేపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. 'వై ఏపీ హేట్స్ జగన్' అంటూ ఓ పోస్టర్‌ను సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ చేశారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించారు.

"జగన్‌మోహన్‌రెడ్డి గారూ.. ఈ నాలుగేళ్ల ఎనిమిది నెలల కాలంలో మీరు చేసిన ఘన కార్యాలకు ఈ ఒక్క చిత్రం సరిపోతుంది. ప్రజలు 'ఏపీ హేట్స్ జగన్', 'వద్దు వద్దు.. ఈ జగన్' 'మళ్లీ మా కొద్దు ఈ జగన్' అని ఎందుకం టున్నారో ఇప్పటికైనా అర్థమైందా జగన్ గారూ?" అని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.



వైకాపా నేతలు ఏపీకి జగనే ఎందుకు కావాలి అంటూ ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో దానికి సెటైరికల్‌గా గంటా శ్రీనివాసరావు ఈ పోస్టర్‌ను ట్విటర్(ఎక్స్)లో షేర్ చేశారు.

# ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనం కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా వాసులు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలనే ఉద్దేశ్యంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ముత్యాల ఇండస్ట్రీస్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) సేవలు అమోఘమని స్థానిక మహిళలు ప్రశంసించారు.దీనిలో భాగంగా బుధవారం ఎలమంచిలి నియోజకవర్గ పరిధి అచ్యుతాపురం మండలం రామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన మహిళా సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు ముత్యాల సతీష్ బాబు, ముత్యాల రాజేష్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు ఆటల పోటీలు, నిత్యవసర వస్తువులను ముత్యాల సతీష్ - రాజేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదమ్ములు మాట్లాడుతూ, ఎంవిఆర్ ట్రస్ట్ అనేది జిల్లావాసులను నాన్న మన ప్రాంతవాసులను, తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వాటి కొరకు మీరు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, మనందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మనకి అండదండ లుగా నిలుస్తున్న తమ తండ్రిని మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న ఆయనకు మీ మద్దతు . ఇవ్వాలన్నారు.ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నిత్య తీర్థయాత్రలు, మెడికల్ క్యాంపులు వంటివి మీ ఆధారాభిమానాలతో నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు కొడుకులుగా పుట్టడం మా పూర్వజన సుకృతమన్నారు. ఈ మేరకు అన్నదమ్ములను స్థానిక మహిళలు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామన్నపాలెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ట్రస్ట్ సభ్యులు యువసేన సభ్యులు సంజు బాబు టీం తో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)



సంపూర్ణ కార్తీక మహాపురాణము

మూడవ రోజు పారాయణము

**పంచమాధ్యాయము :**

'ఓ శివధనుస్సంపన్నా! జనకరాజా! శ్రద్ధగా విను. మనము చేసిన పాపాలన్నింటినీ - నశింపచేయగల శక్తి ఒక్క కార్తీక మాస వ్రతానికి మాత్రమే వుంది. కార్తీకమాసములో విష్ణుసన్నిధిని ఎవరయితే భగవద్గీతా పారాయణమును చేస్తారో వారి పాపాలన్నీ కూడా పాము: కుబుసములాగా తొలగిపోతాయి. అందునే పదీ-పదకొండు అధ్యాయాలను పారాయణ చేసే వారు - వైకుంఠానికి క్షేత్రపాలకులవుతారు. ఎవరయితే కార్తీకమాసంలో తులసీదళాలతోగాని, తెలుపు లేదా నలుపు గన్నేరు పూలతో గాని విష్ణుపూజను చేస్తారో వాళ్లు వైకుంఠానికి చేరి, విష్ణు సమభోగాలననుభవిస్తారు. ఈ కార్తీకమాసంలో హరిహరులెవరి సన్నిధినైనా సరే ఏ పురాణాన్నయినా సరే ప్రవచించేవారు సర్వ కర్మబంధ విముక్తులవుతారు.

**కార్తీక వనభోజనము**

**శ్లో॥ యః కార్తికే సితే వనభోజన మాచరేత్**
**సయాతి వైష్ణవం ధామ సర్వపాపైః ప్రముచ్యతే ?**

కార్తీక మాస శుక్లపక్షంలో వనభోజనము చేసిన వారు పాపవిముక్తులై విష్ణుధామాన్ని పొందుతారు. జప, హోమ, పూజా, భోజన, తర్పణ ఫలాలతో పాపీ క్షుద్ర ఛండాలాది అశౌచవంతుల యొక్క సంభాషణలను వినిన పాపం తుడిచి పెట్టుకు పోతుంది. కాబట్టి. మహారాజా! కార్తీకమాస శుక్లపక్షంలో అన్నిరకాల వృక్షాలతో బాటుగా ఉసిరిచెట్టు కూడా వున్న తోటలోనే వనభోజనమును ఏర్పాటు చేసుకోవాలి. ఉసిరి చెట్టు క్రింద సాలగ్రామము నుంచి. గంధ పుష్పాక్షతాదులతో పూజించి, యధాశక్తి బ్రాహ్మణులను ఆహ్వానించి గౌరవించి, వారితో కలసి భోజనము చేయాలి. ఇలా - కార్తీక మాసములో వనభోజనాన్ని ఎవరయితే నిర్వహిస్తారో, వాళ్లు ఆయా కాలాలలో చేసిన సర్వపాపాల నుంచీ తెములుకుని, విష్ణులోకాన్ని పొందుతారు. జనకజనపతీ! ఈ కార్తీక మహాత్మ్యాన్ని భక్తిశ్రద్ధలతో నిన్న బ్రాహ్మణుడొకడు దుర్యోనీ సంకటము నుంచీ రక్షింపబడ్డాడు. కథ చెబుతాను విను.

**దేవదత్తోపాఖ్యానము:**

పూర్వం కావేరీ తీరములో దేవశర్మ అనే సద్బ్రాహ్మణుడు వుండేవాడు. అతనికొక పరమ దుర్మార్గుడయిన కుమారుడు కలిగాడు. అతని పేరు దేవదత్తుడు. అతగాడి దుష్ట ప్రవర్తనలను గుర్తించిన తండ్రి, అతగాడిని పాపవిముక్తుని చేయాలని సంకల్పించి 'నాయనా! రోజూ కార్తీక ప్రాతః స్నానాన్ని ఆచరించు. సాయంకాలమున హరి సన్నిధిలో దీపారాధనమును చేస్తూ. వుండు. ఈ విధంగా కార్తీక వ్రతాన్ని ఆచరించి ధన్యుడినికా' అని చెప్పాడు. కాని దుర్వర్తనుడయిన ఆ బ్రాహ్మణ పుత్రుడు తానటువంటి కట్టుకథలను నమ్మననీ, కార్తీక వ్రతాన్ని ఆచరించననీ తండ్రికి ఎదురు తిరిగాడు. అందుకు కినిసిన దేవశర్మ తన కుమారుడిని 'అడవిలో చెట్టు తొర్రలో ఎలుకవై పడి వుండు" అని శపించాడు. శాపానికి భయపడిన ఆ విప్ర కుమారుడు తండ్రి పాదాలబడి, తనకు తరణోపాయం చెప్పమని కోరగా ఆ తండ్రి 'నాయనా! నీవు ఎప్పుడైతే కార్తీక మహాత్మ్యాన్ని సంపూర్ణముగా వింటావో అప్పుడే నీ ఎలుక రూపము పోతుందని శాపవిముక్తి అనుగ్రహించాడు.

**దేవదత్తునికి శాపవిముక్తి:**

పితృశాప కారణంగా అప్పటికప్పుడే మూషికరూపాన్ని ధరించిన బ్రాహ్మణ యువకుడు గజారణ్యములో ఫలవంతమైనదే అనేక జంతువులకు ఆధారభూతమైనది అయిన ఒకానొక మహావృక్ష కోటరములో మనసాగాడు. ఇలా కొంతకాలము గడిచాక, ఒకానొకప్పుడు మహర్షియైన విశ్వామిత్రుడు శిష్య సమేతంగా కార్తీక స్నానమాచరించి వచ్చి, ఆ ఎలుక వున్న చెట్టు మొదలునందు విష్ణుడై తన పరివారానికి పరమపావనమైన కార్తీక మహాత్మ్యాన్ని వినిపించసాగాడు.

ఆ సమయంలో దయాహీనుడూ, పాపాలపుట్టా, అడని జీవాలను హింసించి. పొట్టపోసుకునేవాడూ అయిన ఒక కిరాతకుడు ఆ ప్రాంతాలకు వచ్చాడు. పుణ్యపురుషుల దర్శనము వల్ల ఉపకారమేగాని, అపకారము ఏనాడూ జరుగదు. అదే విధముగా, విశ్వామిత్రాది తపోబృంద దర్శనమాత్రం చేత - రవంత పశ్చాత్తాపుడూ జ్ఞానీ అయిన ఆ కిరాతకుడు వారిని సమీపించి 'అయ్యా! మీరు చెప్పుకుంటున్న కథలేమిటి? అని వింటూంటే నాకీ కిరాతక జీవితం పట్ల చిరాకు పుడుతోంది. దయ చేసి ఈ రహస్యమేమిటో చెప్పండి' అనగానే, అతనిలో వివేకం విచ్చుకుంటున్న వైనమును గమనించిన విశ్వామిత్రుడు 'నాయనా! మేము కార్తీక వ్రతాన్ని ఆచరిస్తున్నాము. ఈ కార్తీక మాసములో ఎవరయినా సరే తెలిసిగాని,

తెలియకగాని స్నాన దాన జప తపః పురాణ శ్రవణాదును చేసినట్లయితే వారు వారి సర్వ పాపాల నుంచీ విముక్తులవుతారు. ఈ వ్రతాన్ని భక్తితో ఆచరించే వాళ్లు జీవన్ముక్తులవుతారు' అని తెలియజేశాడు. ఈ విధముగా కిరాతకునికి చెబుతూన్న కార్తీక మహాత్మ్యాన్ని వినడమే తడవుగా - తొర్రలో వున్న ఎలుక తన శాపగ్రస్తరూపాన్ని వదలి వేసి, పూర్వ యువ బ్రాహ్మణ రూపాన్ని పొంది విశ్వామిత్రాదులకు ప్రణమిల్లి తన పూర్వపుగాథను వినిపించి, ఆ ఋషుల నుండి సెలవు తీసుకొని తన ఆశ్రమానికి తరలిపోయాడు. అనంతరము ఆ కిరాతకుడు కూడా ! విశ్వామిత్రాదుల వలన కార్తీక మహాత్మ్యాన్ని కడ కంటా తెలుసుకొనడం వలన ఆ జన్మకి కిరాతకుడయ్యీ కూడా-దేహాంతరాన ఉత్తమగతులను పొందాడు. కాబట్టి ఓ జనకుడా! ఉత్తమ గతులను కోరే వారు ప్రయత్నపూర్వకముగా నయినాసరే కార్తీక వ్రతమాచరించాలి. లేదా. కనీసము కార్తీక మహాత్మ్యన్నయినా భక్తి శ్రద్ధలతో వినాలి.

**పంచమోధ్యాయ స్సమాప్తః**

**షష్టాధ్యాయము:**

శ్రీ వశిష్ఠుడు చెబుతున్నాడు రాజర్షి, జనకా! ఈ కార్తీక మాసము ముప్పయి రోజులు. కూడా - ఎవరైతే శ్రీమహావిష్ణువును కస్తూర్, గంధాదులతోనూ, పంచామృతములతోనూ అభిషేకిస్తారో వారికి పదివేల అశ్వమేధాలు చేసిన ఫలితము లభిస్తుంది. కార్తీక మాసములో సంధ్యావేళ విష్ణుసన్నిధిలో దీపారాధనమును చేసినా, దీపదానము చేసినా వారు విష్ణులోకాన్ని పొందుతారు. ప్రత్తిని శుభ్రపరచి దానితో వత్తిని చేసి, బియ్యప్పిండి లేదా గోధుమపిండితో ప్రమిదను చేసి ఆవునేతిని పోసి, ఆ ప్రతివత్తిని తడిపి వెలిగించి ఒకానొక సద్బ్రాహ్మణుని ఆహ్వానించి, చివరి రోజున వెండి ప్రమిదను, భమిడి వత్తినీ చేయించి, వాటిని బియ్యపు పిండి మధ్యన వుంచి, పూజా నివేదనాదులను పూర్తి చేసి బ్రాహ్మణులకు భోజనము పెట్టి అనంతరము - తాము స్వయంగా

**దీపదానమంత్రము : సర్వజ్ఞాన ప్రదం దీపం**
**సర్వసంప చ్ఛుభావహం ।**
**దీపదానం ప్రదాస్యామి కళాంతిరస్తు సదా మమ ॥**

'జ్ఞానమునూ, సంపదలనూ, శుభములనూ కలిగించే దైవ, దీపదానాన్ని చేస్తున్నాను. దీని వలన నాకు నిరంతరము శాంతి, సుఖములు ఏర్పడుగాక' అని చెప్పుకుంటూ, పిండితో సహా ఆ దీపాన్ని బ్రాహ్మణునికి దానం చేయాలి. అలా చేసిన వారు అక్షయమైన పుణ్యాన్ని పొందుతారు. ఈ దీపదానము వలన విద్య, జ్ఞాన, ఆయుర్వృద్ధి, అనంతరము స్వర్గభోగాలూ కలుగుతాయి. మనోవాక్కాయ కృత పాపాలన్నీ సమసిపోతాయి. విదర్శనార్థమై ఒక కథను వినిపిస్తాను విను.

**లుబ్ధ వితంతువు మోక్షమందుట:**

పూర్వం ద్రావిడ దేశములో ఒక అనాథ వితంతు వుండేది. ఆమె రోజూ భిక్షాటనమును చేసి, వచ్చిన దానిలో - మంచి అన్నమునూ, కూరలని విక్రయించి తాను దూషితాన్నముతో తృప్తిపడుతూ డబ్బును వెన కేయసాగింది. ఇతరుల ఇండ్లలో వంట పనులు, కుట్టుపనులు: మొదలైనవి చేస్తూ ప్రతిఫలముగా వారి వద్ద కొంత ద్రవ్యాన్ని తీసుకుంటూ ఉండేది. అదిగాక ద్రవ్యభిక్షాటన కూడా చేసేది. ఇలా నిత్య ధనార్జనాలగ్నమానసయైన ఆ వితంతువు డబ్బు సంపాదించడమే తప్ప ఏనాడూ హరినామస్మరణ చేయడం గాని, హరికథనో, పురాణాన్నో వినడంగాని, పుణ్యతీర్థ సేవనమునుగాని, 'ఏకాదశీ ఉపవాసమును గాని చేసి ఎరుగదు. ఇటు వంటి లుబ్ధరాలింటికి దైవవశాన శ్రీరంగ యాత్రికుడైన ఒక బ్రాహ్మణుడు వచ్చి - ఆమె స్థితిని - చూసి - ఆమెకు నరకము తప్పదని గుర్తించి, జాలిపడి ఆమెను మంచి దారిలో పెట్టదలచి - 'ఓ అమాయకురాలా! నేను చెప్పేది శ్రద్ధగా విని ఆలోచించుకో. ఈ తోలు శరీరము వట్టి అశాశ్వతమని తెలుసుకో, నేల, నీరు, నిప్పు, నింగి, గాలి అనే పంచభూతాత్మకమైనదే ఈ శరీరము. ఈ దేహము నశించగానే ఆ పంచభూతములు కూడా ఇంటి కొప్పు మీద కురిసి నలుదిక్కులకూ చెదరిపోయే వాననీళ్లలా చెదరిపోతాయి. వీటి మీద నురుగులాటి నీ తనువు నిత్యము కాదు. ఇది శాశ్వతమని నమ్ముకున్నట్లయితే - ఆశల అగ్నిలో పడే మిడతవలె మసి కావడమే తప్ప మేలనేది లేదు. మోహాన్ని, భ్రమలనూ వదలి పెట్టు. దైవమొక్కడే శాశ్వతుడనీ, సర్వభూతదయకారుడనీ గుర్తించు. నిరతమూ హరిచరణాలనే స్మరించు. కామమంటే - కోరిక, కోపమంటే - దురాగ్రహం, భయముంటే - ఆత్మానాత్మీయ భంగత, లోభ మంటే - ధనవ్యయ చింత, మోహమంటే - మమతాహంకారాలు- ఇటు వంటి ఈ ఆరింటినీ వదలిపెట్టు. నా మాట విని, ఇక నుంచయినా కార్తీకమాసములో ప్రాతఃస్నానాన్ని ఆచరించు. విష్ణుప్రీతికై భగవదర్పణంగా దీపదానము చెయ్యి. తద్వారా అనేక పాపాల నుంచి రక్షించబడతావు' అని హితవు చెప్పి, తన దారిన తాను వెళ్లిపోయాడు,

అతగాడి వచోమహిమ వలన ఆమెకు జ్ఞానోదయమైంది. తను చేసిన పాపాలకై చింతించినది. తాను కూడా కార్తీక వ్రతాన్ని చేయాలని సంకల్పించినది. అందుచేత ఆ సంవత్సరములో వచ్చిన కార్తీకమాసాననే వ్రతాచరణమును ప్రారంభించినది. సూర్యోదయ వేళకల్లా చన్నీళ్ల స్నానమును, హరిపూజ, దీపదానము, సిదప పురాణ శ్రవణము - ఈ విధముగా కార్తీక మాసము నెల రోజులూ ఆచరించి చివరి రోజున చక్కగా బ్రాహ్మణసమారాధన కూడా చేసినది. తక్షణమే ఆమె బంధాలు నశించిపోయినదై విగతాసుపై విమానారూఢురాలై, శాశ్వత స్వర్గభోగ సౌఖ్యాలను పొందినది. కాబట్టి 'రాజా! కార్తీకమాసములో అన్నిటికంటే.. ప్రధానమైనది దీపదానము. తెలిసిగాని, తెలియకగాని ఎవరైతే దీపదానము చేస్తున్నారో వారు తమ పాపాలను నశింప చేసుకొన్న వారే అవుతున్నారు. దీనిని వినినా, చదివినా జన్మ సంసార బంధ విముక్తులై విష్ణుభక్తి పరాయణులవుతారు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే షష్టాధ్యాయ స్సమాప్తః - మూడవ రోజు పారాయణము సమాప్తము.**



## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం
### (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్: 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

అదేవిధంగా పార్టీకి సిద్ధాంత బలం కానీ, వారసత్వ సంపద కానీ లేకపోవడం, ఉన్నా అవి చేదుఅనుభవాలు కావడం కూడా లోపమే.

జనసేన పార్టీలో ఇంకో లోపం ఏమిటంటే కులాన్ని ఓటర్ల వరకు తీసుకొని వెళ్ళడం. ఎప్పుడైనా కుల రాజకీయాలు నాయకుల వరకే పరిమితం కావాలి. ఓటర్ల వరకు తీసుకు వెళ్ళకూడదు.

తెలుగుదేశం, కాంగ్రెస్, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలు వారి కులం వాళ్ళకే ప్రాధాన్యత ఇచ్చినా అధికారం పంచుకోవడం వరకు, టికెట్‌లు ఇచ్చుకోవడం వరకే వాటిని పరిమితం చేస్తారు. కార్యకర్తలు, ఓటర్ల స్థాయిలో కులాన్ని తీసుకువెళ్ళరు. అందుకే వాళ్ళు అధికారంలోకి రాగలిగారు. కానీ! జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ మొదలుకొని అందరూ కులాన్ని బహిరంగంగా కార్యకర్తలు, ఓటర్ల వరకు తీసుకుని వెళ్ళడం ఎన్నికల్లో దెబ్బతినటానికి ప్రధాన కారణం.

అదే విధంగా జనసేన పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకపోవడం, పరిణితి చెందిన నాయకత్వం లేకపోవడం, పార్టీ అధినేతకు సరైన మార్గదర్శకత్వం లేకపోవడం తీరని లోటు... ఈ కారణాలతో జనసేనపార్టీ జనాకర్షక పార్టీగానే మిగిలిపోతుందా? లేక ఒక రాజకీయ పార్టీగా ఎదుగుతుందా? అన్నది కాలమే నిర్ణయించాలి.

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**

**(వారసత్వ రాజకీయాల నుండి పుట్టుకొచ్చిన పార్టీ)**

**కాంగ్రెస్ పార్టీ ముక్కలై అందులోనుండి చీల్చుకొచ్చిన పార్టీ :-**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు డా.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవిలో దుర్మరణం చెందటంతో అతని తనయుడు వ్యాపారవేత్త, వారసత్వంగా రాజకీయాలలో ప్రవేశించి, పార్లమెంటు సభ్యుడైన జగన్మోహన్ రెడ్డి తనను ముఖ్యమంత్రిని చేయాలని కేంద్ర నాయకత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ఏ విధంగానైతే నెహ్రూ తర్వాత ఇందిర, ఇందిర తర్వాత రాజీవ్ గాంధీలకు ఆ తర్వాత సోనియా, రాహుల్‌కు కుటుంబ వారసత్వంగా నాయకత్వం అప్పచెప్పారో అదే మాదిరిగా రాష్ట్రంలో తనను ముఖ్యమంత్రిని చేయమని అధిష్టానంపై తిరుగుబాటు బావుటా ఎగరవేశారు.

అందుకు కాంగ్రెస్ అధిష్టానం నిరాకరించడంతో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పేరు కలిసే విధంగా "యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ" (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ) ని జగన్ మార్చి 11, 2011లో స్థాపించారు.

వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి దివంగతనేత రాజశేఖర్ రెడ్డి అనుచరగణమే బలం. అలాగే ప్రజాసంక్షేమం పేరుతో ప్రవేశపెట్టిన పథకాలు రాజశేఖర్ రెడ్డికి ప్రజల్లో మంచి ఆదరణను తెచ్చిపెట్టాయి. అవే వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి అండగా మారాయి.

అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రంలో అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ 2014లో ప్రజావ్యతిరేకతను పట్టించుకోకుండా విభజించడంతో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి ప్రశ్నార్థకమవటంతో కాంగ్రెస్ లోని ప్రముఖ నాయకులంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు రావడం పార్టీకి బాగా కలిసొచ్చిన అంశం.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతబలపడినా 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందలేకపోయింది. ఎన్నికల తరువాత అదే లక్ష్యంతో తన తండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విజయానికి కారణమైన పాదయాత్రలను, ప్రజల్లో ఆదరణను తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను యధాతదంగా జగన్మోహన్ రెడ్డి ఓదార్పుయాత్రలు, పాదయాత్రలు మరియు నవరత్నాలు వంటి హామీలతో 2019లో అధికారానికి చేరువచేశాయి.

ఏది ఏమైనా ప్రాంతీయ పార్టీగా వై.ఎస్.ఆర్. పేరు తప్పిస్తే ఏ విధమైన చరిత్ర, ప్రతిష్ఠ లేదనే చెప్పాలి. అలాగే సంక్షేమ పథకాలు తప్పిస్తే ఏ విధమైన భవిష్యత్ ప్రణాళిక, కార్యాచరణ, ముందుచూపు లేదనే విమర్శలు కూడా ఉన్నాయి.

ప్రజల ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రజలకే సంక్షేమ పథకాల రూపంలో పంచాలంటే ప్రజలందరికీ ఇవ్వడం అసాధ్యం. కాబట్టి ఎక్కువ మందికి ఈ విధమైన పథకాలతో ప్రయోజనం ఉండదు. అందువల్ల తక్కువ సమయంలోనే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవలసివస్తుంది.

ప్రభుత్వాలు చేయవలసింది వ్యక్తిగతంగా ఎవరికి వారు చేసుకోలేని వ్యవస్థలను అభివృద్ధి చేయడం, నిర్వహించడమే కానీ! అందరి జేబుల్లోకి డబ్బులు వేయడం కాదు అనే వాస్తవాన్ని గ్రహించాలి.

ఇటువంటి ప్రభుత్వాల వల్ల ఉత్పాదకత తగ్గి రాష్ట్రం ఆర్థికంగా దిగజారుతుంది. అదే విధంగా ఉపాధి అవకాశాలు తగ్గి, శాంతిభద్రతలు దెబ్బతిని దేశసమగ్రతకు ముప్పు వాటిల్లుతుంది.

భారతీయ జనతా పార్టీ (BJP)

ఎంతటి మహావృక్షమైనా మొక్క నుండే కదా వచ్చేది. ఆ మొక్క కూడా విత్తనం నుండే కదా మొలకెత్తేది. అంటే! అనంత శక్తి ఉండబట్టే కదా ఆ విత్తనం మహావృక్షమయ్యింది. కాబట్టి విత్తనంలో ఉన్న లక్షణాలు, శక్తి మహావృక్షంలోనూ ప్రతిబింబిస్తాయి కదా!

ఇదంతా ఎందుకంటే మనదేశంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ చరిత్ర గురించి తెలుసుకోవాలంటే దాని మూలాలలోకి వెళ్ళాలి. అప్పుడే ఆ పార్టీ సిద్ధాంతాలు, శక్తిసామర్థ్యాలు అర్థమవుతాయి.

భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రియల్ 6న అటల్ బిహార్ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీల నేతృత్వంలో స్థాపించబడినా కూడా, భారతీయ జనతా పార్టీకి మూలమైన మాతృపార్టీ అయిన భారతీయ జనసంఘ్ పార్టీ మాత్రం 1951 అక్టోబర్ 21వ తేదిన డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలో ప్రారంభించబడింది. ఒక విచిత్రమైన పరిస్థితుల్లో ఈ పార్టీని ప్రారంభించారు.

వందల సంవత్సరాల పోరాటం, లక్షల్లో స్వతంత్ర సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. **(మిగతా రేపటి సంచికలో)**

# వల్లూరులో మహిళా సాధికారిక భవనానికి శంకుస్థాపన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 80 వార్డులో ఉన్న విలీన గ్రామం వల్లూరు లో మహిళా సాధికారిక భవనం నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బీశెట్టి వెంకట సత్యవతి ఎంపీ నిధులతో సుమారుగా 70 లక్షల రూపాయలతో ఈ భవన నిర్మిస్తున్నారు. ప్రజలు గ్రామంలో ఇలాంటి భవనం నిర్మాణం జరగాలని సుమారుగా 10 సంవత్సరాల నుంచి అడగడం జరుగుతుంది, గత ప్రభుత్వం లో నాయకులు ఎవరూ కూడా చేయడానికి ముందుకు రాలేదని, కార్పొరేటర్ నీలిమ భాస్కర్ ఈ భవనం నిర్మాణానికి కృషి చేశారని గ్రామస్తులుతెలిపారు మా ప్రాంత ప్రజల చిరకాల కోరికని నెరవేర్చినందుకు ఎంపీకి, కార్పొరేటర్ కి, విలీన గ్రామాల ప్రజలు తరఫున స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఎన్నికలలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేస్తామని ఏమైతే హామీలు నెరవేర్చామని కార్పొరేటర్ నీలిమ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, సూచనలు ఇచ్చి ముందుకు నడిపిస్తున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు, మహిళా సాధికారిక భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎంపీ సత్యవతికి నీలిమ భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డి ఈ మహేష్, ఏఈ అప్పారావు వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కర్, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు సిహెచ్ అప్పలనాయుడు, ఎర్ర సింహాద్రి పాతిన శ్రీను, నగిరెడ్డి రాంబాబు, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి నరసింహారావు మరియు సచివాలయ సెక్రెటరీ వాలంటరీస్ అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగు సినీ చరిత్రలో సంచనాలు సృష్టించిన సూపర్‌స్టార్ కృష్ణ నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగానే కాకుండా తెలుగు సినిమాకు సరికొత్త టెక్నాలజీని పరిచయం చేసిన ఘనుడని విశాఖ సిటీ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సరస్వతి పార్క్ సభ్యులు బుధవారం డాక్టర్ పద్మ భూషణ్ సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ముందుగా కృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం, ప్రేమసమాజం లో విశాఖ సిటీ కృష్ణ & మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ( సరస్వతి పార్క్) ఆధ్వర్యంలో వృద్ధులకు ఆహారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో నటశేఖరుడు ట్రెండ్‌సెట్టర్ సృష్టించారన్నారు.తొలి ఈస్ట్‌మన్ కలర్ సోషల్ చిత్రం, తొలి జేమ్స్‌బాండ్ చిత్రం, తొలి కౌబాయ్ చిత్రం,తొలి తెలుగు సినిమా స్కోప్, తొలి తెలుగు 70ఎంఎం సినిమా, తొలి ఓఆర్‌డబ్ల్యు రంగుల చిత్రం, తొలి ఫ్యూజీ రంగుల చిత్రం, తొలి సినిమా స్కోప్ టెక్నో విజన్ చిత్రాలతో ప్రయోగాల హీరోగా, సాహసాల నటుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు.తొలి ప్యాన్ వరల్డ్ మూవీ చేసిన ఘనత కూడా కృష్ణకే దక్కుతుందన్నారు.కృష్ణ స్థానాన్ని భర్తీ చెయ్యడం ఎవరికీ సాధ్యపడదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీహెచ్ అప్పారావు, విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్, ఎన్ రాంబాబు,న్యూ కాలనీ చిన్న,షేక్ మదీనా, అల్లిపురం శ్రీను, సంతోష్ కుమార్, సెవెన్ హిల్స్ రాజు, సన్యాసి రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ రవి పటాన్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నలపాలెం ఏసీ కళ్యాణమండపం లో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కు చెపుదాం కార్యక్రమం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు పరవాడ మండలంలో గల వివిధ సమస్యలు పై కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వెంట నే సంబంధిత అధికారులకు అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు , మండల జేసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింత కాయల సుజాత ముత్యాలు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు యాలమర్తి బుజ్జి, వెన్నెల సింహాద్రి, కావలి వాసు, తదితరులు పాల్గొన్నారు.

### జగన్ గజగజా వణుకుతున్నారనే విషయం మరోసారి బయటపడింది: నారా లోకేశ్

టీడీపీ నేత బీటెక్ రవిని అరెస్ట్ చేయడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఇప్పటికే పలు అంశాలతో వాడీవేడిగా ఉన్న ఏపీ రాజకీయాలు ఈ ఘటనతో మరింత వేడెక్కాయి. మరోవైపు రవి అరెస్ట్ పై టీడీపీ యువనేత నారా లోకేశ్ స్పందిస్తూ... ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చివరకు పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం పులివెందులకు వెళ్లాలన్నా జగన్ గజగజా వణుకుతున్నారని... బీటెక్ రవి అరెస్ట్ తో ఈ విషయం మరోసారి బయటపడిందని అన్నారు. జగన్ ఎక్కడకు వెళ్తే అక్కడ పరదాలు, బారికేడ్లు, దుకాణాల మూసివేత, ముందస్తు అరెస్ట్ లు, చెట్ల నరికివేతలు సర్వసాధారణమయ్యాయని విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన జనాలను చూడగానే జగన్ భయపడిపోతున్నారని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గ ప్రజలనే ఎదుర్కోలేని పిరికిపంద జగన్ అని దుయ్యబట్టారు.

# ఎమ్మెల్యే వాసు పల్లి హౌసింగ్ డిడి కుంభకోణం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసు పల్లి హౌసింగ్ డిడి కుభకోనానానికి పాల్పడ్డారని జన సేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస రావు అన్నారు. డాబా గార్డెన్స్ లో గల జన సేన పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది రాష్ట్ర స్థాయి సమస్య అన్నారు. పార్టీ నేతలు తెలుగు లక్ష్మి, అర్జున్ సమస్య పై పోరాటం చేస్తున్నారు. దక్షిణ నియోజక వర్గంలో హౌసింగ్ డిడి కుంభకోణం జరుగుతుంది అన్నారు.

2014 , 2019 ఎన్నికల సమయంలో అన్ని వార్డుల నుంచి ప్రజలు చేత ఇళ్ళ కోసం ఎమ్మెల్యే డి డి లు తీయించారు. కానీ, 2023 లో కూడా పక్కా ఇళ్ళు ఇవ్వలేదు అని వాపోయారు. రూ. 500, రూ. 12,500, 25వేలు, రూ.లక్ష వంతున డి డి లు చెల్లించారు అని గుర్తు చేశారు.

వైసీపీ కార్య కర్తలకు మాత్రమే టౌన్ కొత్త రోడ్డు దరి సీ హార్స్ జంక్షన్ లో పక్కా ఇళ్ల కేటాయించారు. నియోజక వర్గంలో వంద మంది వరకు పేద, మద్య తరగతి ప్రజలు డి డి లు తీశారు.



బాధితులు ఇళ్ళ కోసం ఎమ్మెల్యే ప్రజా దర్బార్ లో ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరించడం అన్యాయం అన్నారు. ఎమ్మెల్యే మిగిలిన కుంభకోణం కేసులు కూడా బయట తీసుకు వస్తాను అని పేర్కొన్నారు. ఐదేళ్ల గడిచిన ఇళ్ల ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు అన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి ఇళ్ళ సమస్య పై వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాము అన్నారు. వైసీపీ గద్దె దించి ఇక్కడ జన సేన జెండా ఎగురేసి సత్తా చాటతాం అన్నారు. దక్షిణ నియోజక వర్గం అభివృద్ధిపై స్వేత పత్రం విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.

ఇంకా ఇళ్ల రాని బాధితులు వుంటే జన సేనను సంప్ర దించాలి అని ఆయన కోరారు. 32 వార్డు నేత తెలుగు అర్జున్, మాట్లాడుతూ, డి డి వాపస్ తీసుకొని వారిని బెదిరిస్తున్నారు, సాటి మత్స్య కారులకు అన్యాయం చేస్తున్నారు అని మండి పడ్డారు. వీర మహిళ తెలుగు లక్ష్మి మాట్లాడుతూ, ఇళ్ళు కోసం అడిగితే 8 కేసులు పెట్టారు అని తెలిపారు. అయినా భయపడేది లేదు అన్నారు.

మీడియా సమావేశంలో జన సేన నాయకులు ఎల్. సురేష్ కుమార్, జక్కా వాసుదేవ రావు, అంతోని శేఖర్, సంతోష్ కుమార్, పైడి రాజు, బాధితులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన..

అనంతరం జన సేన 32 వార్డు నేతలు తెలుగు లక్ష్మి, అర్జున్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. బాధితులు డాబా గార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహంకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జన సేన మత్స్య కారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, బాధితులకు ఇళ్ళు వచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# పాదాల ఆకృతిని బట్టి మనిషి వ్యక్తిత్వం చెప్పేయొచ్చట తెలుసా..?

మనిషి శరీరమే ఒక పెద్ద సైన్స్. అందరికీ ఉండేది అవే రెండు కళ్లు, అవే చెవులు, అవే కాళ్లు అన్నీ ఒకేలా ఉన్నా.. ఒకలా మాత్రం ఎవరూ ఉండరు. ఇంకా కొన్ని సార్లు ఈ అవయవాలను బట్టి మనిషి తీరు ఎలా ఉంటుందో కూడా చెప్పే శాస్త్రాలు ఉన్నాయి.

ఎక్కడ పుట్టుమచ్చ ఉంటే ఎలా ఉంటుంది, చెవులు చిన్నగా ఉంటే ఎలా ఉంటారు, కళ్లు పెద్దగా ఉంటే ఎలా ప్రవరిస్తారు, చేతి వేళ్లు, నుదిటి రాతను మారుస్తాయంటారు. పాదాల ఆకృతిని బట్టి వాళ్లు ఎలాంటి వారో చెప్పేయొచ్చట. వ్యక్తిత్వ మనస్తత్వశాస్త్రంలో తాజా పరిశోధన ఆధారంగా.. ఈ ఫుట్ షేప్ పర్సనాలిటీ టెస్ట్ నాలుగు రకాల పాదాల ఆకారాలు మరియు ప్రతి దానితో సంబంధం ఉన్న వ్యక్తిత్వ లక్షణాలను అన్వేషిస్తుంది. మీ గురించి మరియు మీ పక్కన ఉన్న వ్యక్తి గురించి మరింత తెలుసుకోవడానికి, వారి పాదాల ఆకృతిని ద్వారా తెలుసుకోవచ్చు. అవేంటంటే..

**రోమన్ ఫుట్ ఆకారం:** రోమన్ ఆకారంలో ఉన్న ఈ పాదంలో, బొటనవేలు, రెండు, మూడవ వేలు ఒకే ఎత్తులో ఉంటాయి. నాల్గవ, ఐదవ కాలి వేలు ఎత్తు తక్కువగా ఉంటాయి. ఈ పాదాల ఆకారం ఉన్న వ్యక్తి సామాజిక జీవి, స్నేహపూర్వకంగా ఉంటాడు. వారు వ్యక్తులతో కలిసి ఉండటం,కొత్త వ్యక్తులను కలవడానికి బాగా ఇష్టపడతారు. వారు తమ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంలో ప్రవీణులు. అత్యంత ఆత్మవిశ్వాసంతో, నిర్ణయాత్మకంగా ఉంటారు, నాయకత్వ లక్షణాలు ఉంటాయి. పుట్టినప్పటి నుండి స్వీయ భావనతో ఉంటారు. అయినప్పటికీ వారు కార్యాలయంలో ప్రశంసలు, చప్పట్లు సంపాదించడానికి చాలా కష్టపడతారు. ఇతరుల కంటే ప్రత్యేకమైన పని శైలిని కలిగి ఉంటారు. మీరు ఇతరులను అనుకరించరు మరియు ఇతరులు వారిని అనుకరించడం అంత సులభం కాదు. ఏ పని చేసినా విజయం సాధించే అవకాశం ఉంది. వారి ఆలోచన, భావన రెండూ చాలా స్పష్టంగా ఉంటాయి, వారు సాధారణంగా స్వతంత్రంగా పనిచేయడానికి ఇష్టపడతారు. అంటే టీమ్‌లో పని చేయడని కాదు, టీమ్‌లో కూడా బాగా సరిపోతారు. వారు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పడానికి ఎప్పుడూ భయపడరు. అధికారాన్ని స్వీకరించడానికి వెనుకాడరు. వివాదాలను పరిష్కరించడంలో కూడా వీరు తెలివైనవారు. అయితే, కొన్నిసార్లు, వారు మొండిగా గర్వంగా ప్రవరిస్తారు. తమ ప్రియమైనవారి కోసం ఎల్లప్పుడూ ఉంటారు. వారిని సంతోషపెట్టడానికి ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉంటారు. తరచుగా కళ, వినోదం లేదా వ్యాపారం వంటి కెరీర్‌లకు ఆకర్షితులవుతారు.

**గ్రీక్ ఫుట్ ఆకారం:** రెండవ వేలు బొటనవేలు కంటే పెద్దగా ఉంటే దానిని గ్రీక్ ఫుట్ ఆకారం అంటారు. ఈ పాదాల ఆకారం ఉన్న వ్యక్తులు చాలా సృజనాత్మకంగా, సహజమైన, ఉద్వేగభరితంగా ఉంటారు. వారు చాలా శక్తివంతమైన, సాహసం యొక్క బలమైన భావాన్ని కలిగి ఉంటారు. వారు ఇతరుల కలలను శక్తివంతం చేయడానికి జీవితంలో ఏదైనా సాధించగలరనే నమ్మకాన్ని కలిగించడానికి పని చేస్తారు. వీరు చాలా స్వావలంబన, నమ్మకంగా ఉంటారు జీవితంలో అసాధారణమైన మార్గాలను తీసుకోవడానికి భయపడరు. వారు తమ సొంత మార్గంలో వెళ్లడానికి ఇష్టపడతారు. పనిలో జీవితంలో రిస్క్ తీసుకోవడానికి వారు ఎప్పుడూ భయపడరు. జీవితంలో కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అలాగే, వారు ఇతరులను ప్రేరేపించడంలో చాలా మంచివారు. ఆకస్మిక మరియు సాహసోపేత స్వభావాన్ని కలిగి ఉంటారు. కొత్త అనుభవాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఈ వ్యక్తులు కూడా చాలా ఆశావాదులు, ఆదర్శవాదులు.

**ఈజిప్షియన్ ఫుట్ ఆకారం:** బొటనవేలు పొడవుగా ఉండి, మిగిలిన నాలుగు వేళ్లు 45 డిగ్రీల కోణంలో ఉంటే, దీనిని ఈజిప్షియన్ ఫుట్ ఆకారం అంటారు. ఈ పాదాల ఆకారం ఉన్న వ్యక్తులు స్వతంత్రంగా, దృఢ సంకల్పంతో మొండిగా ఉంటారు. వారు మరింత సృజనాత్మకంగా ఊహాత్మకంగా ఉంటారు. సొంత నిర్ణయాలు తీసుకోవడంలో వీరు చాలా తెలివైనవారు. ఇతరుల సమస్యలపై వీరికి మంచి అవగాహన ఉంటుంది. ఎదుటివారి సమస్యలను తమవిగా గుర్తించి వాటికి పరిష్కారాలు చూపి ఇతరులను ఒప్పిస్తారు. కానీ వారి మొండి స్వభావం వల్ల ఇతరులను ఒప్పించడం కష్టం. వారు సంబంధాలలో చాలా విశ్వసనీయంగా ఉంటారు. ఇతరుల రహస్యాలను ఉంచడంలో కట్టుబాట్లను అనుసరించడంలో చాలా ప్రవీణులు. ఎల్లప్పుడూ విజయం కోసం ప్రయత్నిస్తారు. వారి లక్ష్యాలను సాధించాలని కలలు కంటారు. అలాగే చాలా ప్రైవేట్‌గా ఉండటానికి ఇష్టపడతారు. వ్యక్తిగత జీవిత వివరాలను ఇతరులతో పంచుకోవడానికి ఇష్టపడరు. నలుగురి దృష్టికి తగినది ఏదైనా సాధించిందే తప్ప, దృష్టి కేంద్రంగా ఉండటానికి ఇష్టపడరు. తమ విశ్వాసాల కోసం నిలబడతారు. తమ పని పట్ల అపారమైన ఇష్టం కలిగి ఉంటారు.

**చదరపు అడుగు ఆకారం:** ఇక్కడ బొటనవేలు నుంచి చివరి కాలి వరకు ఒకే ఎత్తులో ఉంటాయి. అందుకే దీనిని చదరపు అడుగు అంటారు. ఈ అడుగు ఆకారం ఉన్న వ్యక్తులు చాలా ఆచరణాత్మక మరియు నమ్మదగిన వ్యక్తులు. వారు చాలా కష్టపడి పని చేస్తారు. బలమైన బాధ్యతను కలిగి ఉంటారు. ఏవైనా సమస్యలకు పరిష్కారం వెతుక్కుంటూ వస్తారు. ఎందుకంటే వారి సమయాన్ని మరియు వనరులను ఎలా నిర్వహించాలో వారికి బాగా తెలుసు. వారు చాలా నమ్మకమైన, న్యాయమైన వ్యక్తులు. వీరు వాగ్దానాలను నెరవేర్చడంలో, వారి కట్టుబాట్లను అనుసరించడంలో గొప్ప విశ్వాసం కలిగి ఉంటారు. వారు చాలా తెలివైనవారు. బహిర్ముఖులు, ఇది వారికి త్వరగా సంబంధాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతుంది. వారు చాలా వినయ పూర్వకంగా ఉంటారు విజయాల గురించి ఎప్పుడూ గొప్పగా చెప్పుకోరు. వారి సహనం, పట్టుదల స్వభావంతో లక్ష్యాలను నిర్దేశించ డంలో మరియు వాటిని సాధించడంలో చాలా మంచివారు. ఒత్తిడిని బాగా ఎదుర్కొంటారు. భావోద్వేగాలు లేదా ఆదర్శవాదం ద్వారా సులభంగా ప్రభావితం అవుతారు. వాస్తవంలో జీవించడానికి ఇష్టపడతారు. విశ్లేషణాత్మకంగా, తార్కికంగా ఉంటారు కాబట్టి ఇంజనీరింగ్, అకౌంటెన్సీ, టీచింగ్, లా, బ్యాంకింగ్ మొదలైన వాటికి సంబంధించిన కెరీర్‌లపై ఎక్కువ ఆసక్తి చూపుతారు.



తిరుమల తిరుపతి ఏడుకొండలవాడిని దర్శించుకున్న పీతల గోవింద్ దంపతులు డైరెక్టర్ ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్

## అయ్యప్ప ఆలయంలో అఖండ జ్యోతి ఏర్పాటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం గౌరీ పంచాయతన దేవస్థానంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి మందిరం లో పవిత్రమైన కార్తీక మాసంనుండి అయ్యప్ప స్వామి వారి మకర జ్యోతి దర్శనం వరకు జ్యోతి వెలిగే విధంగా అయ్యప్ప స్వామి మందిరంలో అఖండ జ్యోతిని ఏర్పాటు చేశారు . మంగళవారం రాత్రి జ్యోతిని వెలిగించే కార్యక్రమం అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో నిర్వహించడం జరిగింది. ఈనెల 16న శబరిమల లో ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయం తెరుచుకుంటుంది. అప్పటినుండి మకర విలక్ ప్రారంభమవుతుంది. స్వామివారి మండల పూజలు ప్రారంభమవుతాయి. మాల ధారణచేసిన భక్తులు మండల దీక్ష పూర్తి అయిన అనంతరం స్వామివారి సన్నిదికి దర్శనం కోసం వెళతారని అయ్యప్ప భక్తులు తెలిపారు. కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రమణా జి .కోశాధికారి కర్రీ శివ సూర్య నారాయణ అయ్యప్ప స్వామి ఆలయం గురుస్వామి అప్పారావు . నాని ఆలయ అర్చకులు సూర్యనారాయణశాస్త్రి అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ సత్యవతమ్మను సన్మానించిన వైసీపీ నాయకులు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడి గ్రామంలో అమరపురి విశ్వశాంతి జ్యోతిర్మయి బాబా వారి సన్నిధిలో సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదేశాలతో బుధవారం ఎంపీ బివి. సత్యవతమ్మ ను విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ, మాజ మండల పార్టీ అధ్యక్షులు కె. అచ్చింనాయుడు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందించారు. నేతలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపిపి గోవింద్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఎంపీపీ బోదెపు గోవింద్ మండలంలో గల పోతిరెడ్డిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎగురవేసి,సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలేవారైతే లబ్ధి పొందారో వారంతా తమ ఆర్థిక సంక్షేమాన్ని కొనసాగించుకునేందుకు రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు,ఈ ఓ పిఆర్ డి దీపిక, వైసిపి రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్,వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము,మర్రి రాజు,కాళ్ళ సీతారాం,గణేష్,లాలం లోవరాజు, సత్యనారాయణ,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన టిడిపి పొత్తు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం , జనసేన పార్టీలు ఉమ్మడి కార్యచరణతో ఎన్నికలకు ముందుకు వెళుతున్నాయని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణమండపంలో జనసేన, టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అయ్యన్నపాత్రుడు విచ్చేశారు ముందుగా బిఆర్ అంబేద్కర్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు వైసిపి నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు జనసేన టిడిపి పొత్తు ఎంతో అవసరం అన్నారు అనకాపల్లి నియోజకవర్గంలో పొత్తులో భాగంగా ఏ పార్టీ అభ్యర్థి నిలబడినప్పటికీ జనసైనికులు తెలుగుదేశం కార్యకర్తలు సంఘటితంగా పనిచేసి విజయాన్ని కైవసం చేసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపిం చాలని ఇప్పటినుండే కార్యకర్తలు సమిష్టిగా కలిసి పనిచేయాలని సూచించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు తన వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గోవింద సత్యనారాయణ జనసేన నాయకులు పరుచూరి భాస్కర రావు నియోజకవర్గం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నచిన్న అభిప్రాయ బేదాలను పక్కనపెట్టి సమిష్టి కృషితో వైసీపీని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు పెద్ద ఎత్తున ఇరు పార్టీల కార్యకర్తలు హాజరైన సమావేశంలో కొంతమంది మాట్లాడేందుకు అవకాశం కల్పించకపోవడంతో అసహనానికి గురయ్యారు. వాదనలకు దగ్గరగా సర్ది చెప్పడంతో వారు శాంతించారు. ఈ సందర్భంగా కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన విందు భోజనంలో తోపులాట జరిగింది నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ కాంత్రేగుల నారాయణరావు ,మల్ల సురేంద్ర, పోలారపు త్రినాధ, బొద్దపు ప్రసాద్, కాయల మురళి కోట్నిబాలాజీ, సబ్బవరపు గణేష్ ,బుదిరెడ్డి చిన్న, గంటా గోవిందా, మంగ ఈశ్వర్, సత్య రావు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దేశ నాయకులు,కవుల చిత్రపటాలు వితరణ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలం పద్మనాభ రాజుపేట, బయ్యవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఆ పాఠశాల చెందిన పూర్వ విద్యార్థులు జెర్రిపోతుల వెంకట్, కరిపిరెడ్డి జోగారావు, మొల్లి అప్పారావు, అడపా శ్రీనివాసరావు తదితరులు కలిసి పలువురి స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకులు, కవుల చిత్రపటాలను వితరణగా అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో టిడిపి సీనియర్ నాయకులు ఎడ్ల నారాయణరావు, పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా చిత్రపటాలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని యు వరలక్ష్మికి అందజేశారు. అంతక ముందు సరస్వతి విగ్రహానికి టిడిపి సీనియర్ నేత, ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పీలా రవీంద్ర మాట్లాడుతూ నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. టిడిపి సీనియర్ నేత నారాయణరావు చదువులో ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించి, కుటుంబ సభ్యులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ, కె వీరభద్రరావు, ఉపాధ్యాయిని కృష్ణవేణి, పూర్వ విద్యార్థి కాపారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న గాజువాకలో జరిగే కార్మిక ,కర్షక ,ప్రజాసంఘాలు సమావేశాన్ని జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విజయవాడలో ఈనెల27,28 తేదీలలో రెండు రోజులు పాటుజరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలని గాజువాకలో ఈనెల 20 న జరిగే సన్నాహక సమావేశాలు జయప్రదం చేయాలని అనకాపల్లి సిపిఐ కార్యాలయంలో రైతు కార్మిక సంఘాల నాయకులు కరపత్రం ఆవిష్కరించారు .

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల వ్యతిరేక చట్టాలు రద్దు చేసే వరకు పోరాడిన రైతుల పై కేంద్రం ప్రభుత్వం కక్ష కట్టిందని రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా, విత్తనాలు ,ఎరువులు, క్రిమిసంహారక మందులు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో రైతుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

అలాగే కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 400 కార్మిక చట్టాలను 44 కోడ్లుగా కుదించి కార్మిక హక్కులు కాలరాసిందన్నారు.

మోడీ ప్రభుత్వం సముద్రానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, ఒక్కరికీ ఉద్యోగ అవకాశం కల్పించక పోగా, ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ సంస్థలన్నీ తెగ నమ్మడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. దీనికి వ్యతిరేకంగా జరిగే సన్నాక సమావేశానికి రైతు, కార్మిక సంఘాల నాయకులు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సన్యాసిరావు, ఏఐటియుసి నాయకులు వై. ఎన్. భద్రం,రైతు సంఘం నాయకులు కోరుబిల్లి శంకర్రావు, సత్యనారాయణ, సూరిబాబు, పాల్గొన్నారు.

## కేఎసీసీసీఎల్ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఎసీసీసీఎల్) ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు సత్వరం అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్, కేఎసీసీసీఎల్ చైర్పర్సన్ డా. కృతికా శుక్లా అధికారులను కోరారు.

బుధవారం కలెక్టరేట్ కోర్టు హాటులో కెఎస్సిసిఎల్ 39వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ కృతిక శుక్లా, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, కేఎసీ సీసీఎల్ సీఈవో, ఎండీ సీహెచ్ నాగనరసింహారావుతో కలిసి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనులు పై సమీక్షించారు. తొలుత గత జులై నెలలో జరిగిన 38వ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. అనంతరం సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్ సిటీ మిషన్ ప్రాజెక్టు క్రింద ఇప్పటి వరకూ పూర్తయిన పనుల వివరాలు, ప్రస్తుతం జరుగుతున్న పనుల ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టుల్లో చివరి దశకు చేరిన వాటిని త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ఇందుకు ఆయా పనులను ముమ్మరం చేయాలని కోరారు.

మూడు దశల్లో రూ. 68.10 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో రెండు దశల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మూడో దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) కార్యకలాపాల పునరుద్ధరణకు సంబంధించి ఆశక్తి, సంసిద్ధత తెలిపిన సంస్థల నుంచి ప్ర తిపాదనలు తీసుకోవాలన్నారు. ఐసీసీసీ పునరుద్ధరణ అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈ ప్రతిపాదనలను సమగ్రంగా అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.వెంకటరావు, స్వతంత్ర డైరెక్టర్ టీవీఎస్ కృష్ణకుమార్, జేవీఆర్ మూర్తి, కంపెనీ సెక్రటరీ ఎం. ప్రసన్న కుమార్, ఫైనాన్స్ మేనేజర్ సీహెచ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్ఈఓ కాశీ విశ్వేశ్వరరావు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** 56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుచ్చయ్యపేట శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, అవగాహనా ర్యాలీ ని బుధవారం నిర్వహించారు. పుస్తక ప్రదర్శనను బుచ్చయ్యపేట మండల విద్యాశాఖాధికారి బి. కాశీ విశ్వేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని వారోత్సవాలు పట్ల అవగాహనా కల్పించారు. గ్రంథాలయాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాధికారి ఆర్. కృష్ణారావు, రీడర్స్, పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర సేవ పీఠం నిత్య అన్నదానం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభం మండలం మద్ది గ్రామంలో శ్రీ ధర్మ శాస్త సేవా పీఠం నిత్య అన్నదానం (మహా నారాయణాయ సేవా) కార్యక్రమంలో పద్మనాభం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ కంటుబోతు రాంబాబు , భీమిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ వాసురాజు , మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గాడు శ్రీను , పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కోరాడ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా యలమంచిలి శాఖా గ్రంథాలయంలో బుధవారం నాడుగ్రంథాలయాధికారి వి. ఆనంద్ అధ్వర్యంలో పుస్తక ప్రదర్శన,ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పౌరసేవా సంఘం అధ్యక్షులు పుల్లా వెంకట్రావు,రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఆడారి పూరిజగన్నాధం, సత్యారావు, పాపారావు,రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. అప్పారావు,షేక్ అబ్దుల్లా, సూరిబాబు, కాళిదాసు, సాంబమూర్తి, సత్యనారాయణ, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శివాజీ ఆకస్మిక మృతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 80 వ వార్డు నూకాలమ్మ కోవెల వద్ద విల్లూరు వారి వీధిలో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త, ఎన్టీఆర్ బాలకృష్ణ ఫ్యాన్స్ అభిమాని దాడి శివాజీ (60) అనారోగ్యంతో మృతి చెందారు. శివాజీ భార్య లక్ష్మి కూడా సంవత్సరం క్రితం చనిపోయింది. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.విశాఖపట్నంలో ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి స్వర్గస్తులయ్యారు. 1985 నుండి 2014 వరకు నుండి ప్రతి ఎన్నికలలో ఎన్నికల బూత్ ఏజెంట్ గా పని చేసారు .గతంలో 26వ వార్డు కార్యదర్శిగా, ప్రతి ఎన్నికలకు బాధ్యతగా పోలింగ్ ముగిసే వరకు బూత్ లో ఉండేవారు. పార్టీలో నిబద్ధతతో పనిచేసే కార్యకర్త మన మధ్యన లేకపోవడం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని, అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు.

బుధవారం ఉదయం వారి స్వగృహంలో శివాజీ పార్థవదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు బొలిశెట్టి శ్రీనివాసరావు బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు వైసీపీ నాయకులు కొణతాల భాస్కరరావు కేఎన్వి సత్యనారాయణ పైసా మాస్టర్ బుద్ధ లక్ష్మి అప్పారావు వీధి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్థాయి సంఘం సమావేశంలో 35 అంశాలు ఆమోదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జీవీఎంసీ స్థాయి సంఘం సమావేశ మందిరములో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం పొందుపరిచిన అజెండాలో 23 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 13 అంశాలు పొందుపరచగా మొత్తం గా 36 అంశాలను స్థాయి సంఘ సభ్యులు చర్చించగా, 2వ అంశంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి తప్పుడు దస్తావేజులతో ఒక ఆస్తి పన్ను విధింపు విషయంలో నెలకొన్న ఫిర్యాదు పై అప్పటి అధికారులపై విచారణ చేపట్టాలని సభ్యులు నిర్ణయిస్తూ ఆ అంశాన్ని ఆమోదించడమైనదని తెలిపారు. అలాగే 22వ అంశంపై చర్చ జరగగా, ఆ అంశంపై సమగ్ర వివరణను మరలా స్థాయి సంఘానికి తెలియజేయాలని సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ ఆ అంశాన్ని వాయిదా వేయడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.7.91 కోట్ల అభివృద్ధి పనులకు ,ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు సందర్భాల్లో కార్మికులు ఏర్పాటు కొరకు సుమారు రూ.11.55 లక్షలు, రెవెన్యూ విభాగం మొదలైన అంశాలతో కలిపి మొత్తం 35 అంశాలను సభ్యులు ఆమోదించడమైనదన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, పి.సింహాచలం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్, రత్నాకర్ రెడ్డి, శాంతిరాజ్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆలోచనలను సాకారం చేసుకుంటూ సాగండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు తమ ఆలోచనలను సాకారం చేసుకుంటూ ముందుకు సాగాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ జిఐఎస్ డేని పురస్కరించుకుని ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఒకరోజు సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిఐఎస్ బియాండ్ ఎర్త్ అనే అంశంపై ఈ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య స్టీఫెన్ మాట్లాడుతూ తమ సామర్థ్యాలను పూర్తిస్థాయిలో ప్రస్ఫుటం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. అవకాశాలకు కొదవ లేదని, ఆకాశమే హద్దుగా మీరు ఎదగాలని అన్నారు. జిఐఎస్ ఎంతో ఆసక్తి రేకెత్తించే అంశమని, దీనిని నేర్చుకోవడం తనకు సైతం ఎంతో ఇష్టమన్నారు. స్వయంగా తాను విభాగానికి వచ్చి విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకుంటామన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం నాక్‌లో అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ స్థానం సాధించడం వెనుక విద్యార్థుల కృషిని అభినందించారు. దీని సంపూర్ణ ఫలితాలను నేడు విద్యార్థులు పొందుతారన్నారు. వర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థిని తమ సొంత బిడ్డలుగా భావిస్తూ వారికి అవసరమైన మౌళిక వసతులను, విద్య-బోధన అనుకూల వాతావరణాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కల్పించారన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్, ఆచార్య కాకాని నాగేశ్వర రావు, ఆచార్య డి.లలిత భాస్కరి తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు
సంప్రదించండి
8008767633,
7981904385

# గవర్నర్‌కు ఆత్మీయ స్వాగతం పలికిన అరుకు నియోజకవర్గం ఎమ్మెల్యే



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర కాశ్మీర్ అరుకు పర్యటనకు విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారికి నేడు అరుకు రైల్వే అతిథి గృహం యందు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికిన గౌరవ అరుకు నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ యొక్క ఆత్మీయ స్వాగత కార్యక్రమంలో వైసిపి పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొట్టగుళ్ళీ భాగ్యలక్ష్మి గౌరవ ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ర్శీ సుమిత్ కుమార్ వైసిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్టీసెల్ ప్రధాన కార్యదర్శి శ్రీ శెట్టి గంగాధర స్వామి.మరియు ప్రజాప్రతినిధులకు వైసీపీ నాయకులు అధికారులు తదితరులు రాష్ట్ర గవర్నర్ గారికి ఘన స్వాగతం పలికారు.

# ఎంపీ సత్యవతి సుడిగాలి పర్యటన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిఎంపీ డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి బుధవారం అనకాపల్లిలో సుడిగాలి పర్యటన చేశారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఎన్టీఆర్ గ్రౌండ్లో ఎంపీ లాడ్స్ నిధులు 70 లక్షలతో బాలిక క్రీడాకారులకు వసతిగా చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా స్పోర్ట్స్ కార్యాలయం, సచివాలయ కార్యాలయం, మరుగుదొడ్లు తదితర నిర్మాణాలు చేయాలని సలహాలు ఇచ్చారు. ఎన్టీఆర్ మైదానాన్ని క్రీడాకారులకు వీలుగా కోటి రూపాయలతో నిర్మిస్తున్నామని దానికనుగుణంగా తయారు చేయాలని అధికారులకు సూచించారు. దీనిలో ఎంపీ లాడ్స్ నిధులు రు. 30 నుంచి 40 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. క్రికెట్ ,వాలీబాల్, హాకీ వంటి ఆటలతో పాటు వాకింగ్ ట్రాక్, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. అనంతరం శారద నది ఒడ్డున శాంతి పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. జీవీఎంసీ అధికారులతో మాట్లాడుతూ ప్రజకు సేద తీరేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనికి ఎంపీ లాండ్స్ నిధులు 10 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. సందర్శనీయ ప్రాంతమైన తుమ్మపాల బొజ్జన్నకొండ వద్ద చేపడుతున్న టూరిస్ట్ ఎమినిటీ సెంటర్ ను పరిశీలించారు. స్వదేశీ దర్శన్ స్కీంలో భాగంగా కేంద్ర నిధులు 7.5 కోట్ల రూపాయలు చేపడుతున్న భవనాన్ని పరిశీలించారు. 1.6 ఎకరాల స్థలంలో చేపడుతున్న ఈ సెంటర్లో లైబ్రరీ, టూరిజం ప్రాంత విశిష్టత, హాలు ,పార్కింగ్ వంటివి సక్రమంగా నిర్మించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతమైన సీతానగరంలో పర్యటించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అనువుగా క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు సర్వ శిక్ష అభియాన్ అధికారులతో మాట్లాడారు. తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ నాయకులు విద్యార్థులు కృతజ్ఞతగా ఎంపీ ను సత్కరించారు. . వైసిపి నాయకులు డాక్టర్ విష్ణుమూర్తి , గైపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

సంతాన సాఫల్యతకు
ఆయుర్వేద మందులతో చికిత్స
కృత్రిమ పద్ధతులు కాకుండా ఎటువంటి ఆపరేషన్స్ లేకుండా మీరే మీ పిల్లలుగా పుట్టాలి అనుకునే వారు సంప్రదించండి.
Dr.R. Sivaji Ph.D,. INFERTILITY SPECIALIST
ట్రైఫోర్స్ : మీ వ్యాదులకు మీరు వాడే మందులతో పాటు వాడిన ఆయా వ్యాదులు తొందరగా శాస్వతంగా తగ్గుతాయి ట్రైఫోర్స్ పోర్ట్ : వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తకు వాడే మందు. ఇది నిత్య యవ్వనంతో సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘకాలం జీవించేలా చేస్తుంది.
Online & offline Cell: 94401 04422



# రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ లాభాపేక్ష లేని సంస్థ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ లాభాపేక్ష లేని సంస్థ అని, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 'విద్యతో స్వేచ్ఛ' అనే లక్ష్యంగా పనిచేస్తుందని రౌండ్ టేబుల్ ఏరియా 9 చైర్మన్ టీఆర్ విక్రాంత్ హనుమంతు తెలిపారు.బుధవారం విశాఖలో ఏరియా 9రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో సంస్థ 25 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజ సేవలో సంస్థకు సహాయసహకారాలందించిన పలువురు దాతలను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విక్రాంత్ హనుమంతు మాట్లాడుతూ సంస్థ మెరుగైన మౌలిక సదుపాయాలకు దోహదపడటానికి మరియు నిరుపేద పిల్లలకు విద్యను అందించడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ఎన్నో సేవాకార్యక్రమాల ద్వారా అనేకమంది విద్యార్థినీ, విద్యార్థుల విద్యకు తోడ్పాటు అందించామని భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాదాపు 26 మందిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా 9 వైస్ చైర్మన్ మక్సూద్ అహ్మద్,ప్రాజెక్ట్ కన్వీనర్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ
మహాస్వామి వారి
జన్మోత్సవం
17 నవంబరు, 2023 (శుక్రవారం)
కార్యక్రమములు
ఉదయం - 08.00 గంటలకు మహా గణపతి పూజ
ఉదయం - 08.30 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకం
ఉదయం - 09.00 గంటలకు రుద్రక్రమార్చన
ఉదయం - 09.30 గంటలకు రక్తదాన శిబిరం
ఉదయం - 10.00 గంటలకు ఆవహంతీ, ఆయుష్య హోమం
ఉదయం -10.30 గంటలకు పాదపూజ, భిక్షావందనం
ఉదయం - 11.00 గంటలకు శ్రీచరణుల అనుగ్రహ భాషణం
ఉదయం -11.30 గంటలకు మహా పూర్ణాహుతి
మధ్యాహ్నం -12.00 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ
మధ్యాహ్నం -03.00 గంటలకు వేద సభ
మధ్యాహ్నం -04.00 గంటలకు వస్త్రదానం

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచే గొప్ప నాయకుడు జగనన్న



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా గంభీరం పంచాయతీ లో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైస్ యంపిపి బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ ఆద్వర్యంలో ఘనంగా సాదర స్వాగతం తో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లోభాగంగా అవంతి చేతులు మీదుగా వైసిపి పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు అందించలేని విదంగా ఈ నాలుగున్నర ఏళ్ళలో అర్హులైన నిరుపేదలు అందరికి డీబీటి నాన్ డీబీటి ద్వారా 4.69 లక్షల కోట్లు రూ అందేలా చేసిన నాయకుడు జగనన్న అని,మహిళా సార్ధకత తో పాటు పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం మొదలుకొని రైతన్న రాజ్యం తీసుకురావడం అలాగే పేదలకు ఉచిత వైద్య విధానంలో దేశంలో ఏ నాయకుడు అందుకోలేని వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి మానవ వనరులు బ్రెయిన్,ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం పై సుదీర్ఘ దూర దృష్టి కలిగి రాజకీయ పాలనా యంత్రాంగం నూతన ఒరవడులు సృష్టి కర్త యై రాష్ట్ర ప్రజలు మనసుల్లో నిలిచిపోయాడు అని ,ఆయన వెంటే ప్రజలు ఉన్నారని ఈ విషయాన్ని రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా వాడ వాడలా ప్రతీ గడపకు చేరేలా ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన పాలనను చెరేలా నాయకులు కార్యకర్తలు భాద్యత తో పని చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు కు మీ వంతు చిత్త శుద్ధి తో పని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని వివరణ పూర్వకంగా తెలిపే బుక్ లెట్ ను మహిళలకు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం వైసిపి పార్టీ శ్రేణులు సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676